




Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight


# వజ్ర భారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక








సంపుటి : 4 సంచిక : 114 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: శుక్రవారం 25-4-2025 పేజీలు : 12 E-mail:vajrabharathi@gmail.com




## ముష్కర మూకలను మట్టిలో కలిపేస్తాం: ప్రధాని మోదీ

**ఉగ్రవాదులను, వారికి మద్దతిస్తున్న వారిని కలలో కూడా ఊహించలేని విధంగా శిక్షిస్తాం**

ఎక్కడ దాక్కున్నా సరే వెతికి మరీ పట్టుకొస్తాం

ఉగ్రవాద శేషాన్ని సమూలంగా అంతం చేసే సమయం వచ్చింది

ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరికలు

మధుబని: పహల్గాంలో పర్యాటకులను పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులు భూమండలంలో ఎక్కడ దాక్కున్నా సరే వెతికి మరీ పట్టుకొని శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తేల్చిచెప్పారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న దుష్ట శక్తులకు తగిన శిక్ష విధించక తప్పదని హెచ్చరించారు. గురువారం బిహార్‌లోని మధుబనిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. రూ.13,500 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, నమో భారత్ ర్యాపిడ్ రైలుతోపాటు మరికొన్ని రైళ్లను ప్రారంభించారు. జాతీయ పంచాయత్ అవార్డులు ప్రదానం చేశారు. పహల్గాం మృతులకు సంతాప సూచకంగా బహిరంగ సభలో తొలుత మౌనం పాటించారు. అనంతరం మోదీ కొద్దిసేపు ఆంగ్ల భాషలో మాట్లాడారు. పహల్గాం ఉగ్రవాద దాడి వెనుక ఉన్న ముష్కరులందరినీ కచ్చితంగా శిక్షిస్తామని ప్రతిన బూనారు. ఇలాంటి దాడులు మన నైతిక స్థైర్యాన్ని ఏమాత్రం దెబ్బతీయలేవని అన్నారు. శత్రువులు

- మిగతా 2వ పేజీలో

## వేగవంతమైన సేవలకు ఏఐ వినియోగం



**స్మార్ట్ పాలనకు '4. ఓ'లో అధిక ప్రాధాన్యం**

**పాత పాలన పంథాను మార్చుకోవాలి**

**గతంలోని పద్ధతులకు**

**నూతన సాంకేతికత జోడించాలి**

**ఆ దిశగా ప్రజాసేవకు సిద్ధం కావాలి**

**రాష్ట్రంలో త్వరలోనే భారీ డేటా లేక్**

**శాఖాధిపతులకు ఏఐ వర్క్‌షాప్**

**ప్రారంభంలో సీఎం చంద్రబాబు**

అమరావతి: ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడానికి కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ను వినియోగించినా, పాలనలో మానవీయ కోణం అత్యంత ముఖ్యమని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్ పాలనను ప్రజలకు అందించాలని చెప్పారు.

2లో



2లో

## అందుకే మేడిగడ్డ బరాజ్ కుంగింది

సికెంట్ పైల్స్ నిర్మాణంలో లోపంతోనే బుంగలు ఏర్పడి బరాజ్ కుంగింది

మరెన్నో బుంగలు ఏర్పడి ఉండొచ్చు.. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగొచ్చు

సైట్ పరిశోధనలు, డిజైన్లు, నిర్మాణం, పర్యవేక్షణ అంతా లోపభూయిష్టం

అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం ఇదే తరహాలో లోపాలు

3 బరాజ్‌లపై అధ్యయనం చేయాలి

ఎన్డీఎస్ఏ తుది నివేదికలో స్పష్టీకరణ

## గగనతలం మూసివేసిన పాక్...

ప్రయాణికులను అప్రమత్తం చేసిన ఎయిరిండియా, ఇండిగో

పహల్గామ్ ఉగ్రదాడితో భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు

పాక్ పై పలు కఠిన చర్యలు ప్రకటించిన భారత్

అదే రీతిలో స్పందించిన పాక్

భారత విమానాలకు తమ గగనతలం మూసివేస్తున్నట్టు ప్రకటన

విమాన సర్వీసులపై ప్రభావం



న్నరత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించడం తెలిసిందే. ఈ అనూహ్య పరిణామంతో పలు అంతర్జాతీయ విమాన సర్వీసుల రాకపోకలకు అంతరాయం ఏర్పడవచ్చని ప్రముఖ విమానయాన సంస్థలు ఇండిగో, ఎయిరిండియా తమ ప్రయాణికులను అప్రమత్తం చేశాయి. విమానాలను ప్రత్యామ్నాయ, సుదీర్ఘ మార్గాల్లో మళ్లించాల్సి వస్తుందని, దీనివల్ల ప్రయాణ సమయం పెరిగే అవకాశం ఉందని ఆ సంస్థలు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలిపాయి.

- మిగతా 2వ పేజీలో

## ప్రపంచానికి మోడల్‌గా తెలంగాణను చూపుతాం

**'భారత్ సమ్మిట్%-%2025' నిర్వహణపై మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించిసదస్సులో ప్రత్యేకంగా వివరిస్తామని వెల్లడి**

**మంత్రి ఉత్తమ్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ తదితరులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష**



2లో

హైదరాబాద్: తెలంగాణను ప్రపంచానికి ఒక మోడల్‌గా చూపేందుకు రెండు రోజుల భారత్ సమ్మిట్%-%2025 అంతర్జాతీయ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఓ గొప్ప కార్యక్రమంగా నిర్వహించనుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

## ప్రతి పంచాయతీలో జాతీయ సమగ్రతా ప్రాంగణం

వాటి స్థలాలు, ఆస్తులకు ఆడిట్ జరగాలి.. అవి స్వయంప్రతిపత్తి సాధించాలి

అభివృద్ధి, ఆకాంక్షలతో స్వర్ణ గ్రామాలుగా వెలగాలి.. నిధుల మళ్లింపు, వృథా వ్యయం వద్దని ఆదేశించా

పారదర్శకంగా సిబ్బంది బదిలీలు.. ఉపాధి కూలీలని అనొద్దు

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన

2లో



అమరావతి: స్థానిక సంస్థలు అన్ని రంగాల్లో స్వావలంబన సాధించి స్థానిక ప్రభుత్వాలుగా మారేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపిచ్చారు. దానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామ పంచాయతీలో జాతీయ

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరుడు మాధవరెడ్డి అరెస్టు

మదనపల్లె దస్త్రాల దహనం కేసులో నిందితుడు

ఘటనలో ప్రధాన కుట్రదారుగా అభియోగాలు



కడప: అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల దహనం కేసులో వంకరెడ్డి మాధవరెడ్డిని గురువారం సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. ఘటనలో ప్రధాన కుట్రదారుగా ఆయనపై సీఐడీ అభియోగాలు మోపింది.

2లో

## ఎంఐఎం గెలుపు లాంఛనమే!

'స్థానిక' ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

పోలింగ్‌కు బీఆర్ఎస్ గైర్హాజరు..

ఓట్లేసిన కాంగ్రెస్

హైదరాబాద్: నామినేషన్ల చివరి రోజు నుంచి పలు ఊహాగానాలతోపాటు

## వేగవంతమైన సేవలకు
# ఏఐ వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

స్మార్ట్ పాలనకు '4.ఓ'లో అత్యంత ప్రా?ధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలో గురువారం ప్రభుత్వశాఖాధిపతుల కోసం ఏర్పాటు చేసిన రెండు రోజుల ఏఐ వర్క్‌షాపును సీఎం చంద్రబాబు ప్రారంభించారు. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్" అంశంపై జరిగిన వర్క్‌షాపలో అధికారులకు పలు సూచనలు చేస్తూ సీఎం ప్రసంగించారు. పాలనలో ఏఐకు అధిక ప్రాధాన్యం ఇస్తూనే మానవీయ కోణంలో ప్రజలకు సేవలందిస్తామని, సంక్షేమాన్ని అమలు చేస్తామని సీఎం చెప్పారు. ఏఐ ఆధారిత స్మార్ట్ పాలనా వ్యవస్థ వల్ల రియల్ టైమ్‌లో వేగవంతమైన సేవలు అందుతాయని తెలిపారు. పాత పరిపాలనా విధానాలకు నూతన సాంకేతిక నైపుణ్యాలను జోడిస్తామన్నారు. అధికారులు ఈ దిశలో ప్రజా సేవలకు సిద్ధం కావాలని సీఎం పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో త్వరలోనే భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖను ఆదేశించారు. టెక్నాలజీలో వచ్చిన మార్పులను ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఒకప్పుడు ఇంటర్నెట్ కనెక్షన్ కోసం ఎదురు చూసేవారమని, 2 ఎంబీపీఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ సేవలు దొరకడమే గగనమయ్యేదని గత రోజులను గర్తుచేశారు. ఆ దశ నుంచి వేగవంతమైన ఇంటర్నెట్ సేవలతో కూడిన పాలన అందించే స్థాయికి ఎదిగామని చెప్పారు. ఇప్పుడు డేటా ఆధారిత పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ముప్పయి ఏళ్ల క్రితం చేసిన ప్రయత్నంతో నేడు టెక్నాలజీలో ఏపీ కీలకంగా ముందుందని అన్నారు. ఒకప్పుడు ఇస్రో ఉపగ్రహ ప్రయోగాలను ఆశ్చర్యంగా చూశామని, ఇప్పుడు మన స్టార్ట్‌పలు రూ. 30 కోట్లతో ఉపగ్రహాలను తయారు చేస్తున్నాయని చంద్రబాబు చెప్పారు. దీంతో .. ప్రపంచం మనవైపు గర్వంగా చూస్తోందని చెప్పారు.

## ఎంఐఎం గెలుపు లాంఛనమే!

(మొదటి పేజీ తరువాయి)



హైదరాబాద్: నామినేషన్ల చివరి రోజు నుంచి పలు ఊహాగానాలతోపాటు ఉత్కంఠను రేకెత్తించిన హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, మధ్యాహ్నం రెండు గంటల వరకు పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 4 గంటల వరకు సమయమున్నప్పటికీ, చివరి రెండు గంటల్లో ఎవరూ రాలేదు. మొత్తం 112 మంది ఓటర్లలో.. 88 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎంఐఎం నుంచి మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, బీజేపీ నుంచి ఎన్.గౌతమ్‌రావు పోటీ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ సభ్యులెవరూ పోలింగ్‌లో పాల్గొనలేదు. పార్టీల వారీగా పోలింగ్‌కు హాజరైన ఓటర్ల సంఖ్యను బట్టి ఎంఐఎం గెలుపు లాంఛనమేనని తెలుస్తోంది. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ జరగనుంది. సంఖ్యాబలం లేనప్పటికీ బీజేపీ బరిలో ఉండటంతో ఏం జరగనుందోనన్న ఆసక్తి నెలకొంది. తమ పార్టీలకు గెలిచేంత ఓటర్ల సంఖ్య లేకపోవడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉన్నాయి. చివరి క్షణం వరకూ తమకు ఇతర పార్టీల ఓట్లు పడతాయన్న బీజేపీ, పోలింగ్ అనంతరం సైతం కాంగ్రెస్ ఓట్లు కొన్ని తమకు పడ్డట్లు పేర్కొంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్.. ఎంఐఎం తొత్తుగా మారిందని బీజేపీ అభ్యర్థి గౌతమ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాటకాలు బయటపడ్డాయని, ఎంఐఎంకు వాటి మద్దతు ఉన్నట్లు తేటతెల్లమైందన్నారు. కశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాద దాడికి నిరసనగా బీజేపీకి చెందిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి నల్ల దుస్తులతో పోలింగ్‌కు హాజరయ్యారు. మిగతా బీజేపీ ఓటర్లు చేతులకు నల్లరిబ్బన్లు చుట్టుకొని వచ్చారు.

## అందుకే మేడిగడ్డ బరాజ్ కుంగింది

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ నిర్మాణంలో నాణ్యత పర్యవేక్షణ కొరవడటంతోనే 7వ బ్లాక్ కుంగిపోయిందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ తేల్చింది. బరాజ్ పునాదుల(ర్యాఫ్ట్) కింద సికెంట్ పైల్స్‌ను నీళ్లను నిలువరించేలా నిర్మించడంలో విఫలమైనట్టు నిర్ధారించింది. దీంతో ఇసుక భారీగా కొట్టుకుపోయి పునాదుల కింద పెద్దపరిమాణంలో బుంగలు ఏర్పడ్డాయని నిర్ధారించింది. బరాజ్‌కి ఎగువన 20%-%21 పియర్ల మధ్య ఏర్పడిన భారీ గుంత, 17వ పియర్‌కి దిగువన ఏర్పడిన గుంతలే దీనికి సంకేతమని స్పష్టం చేసింది. సికెంట్ పైల్స్(కటాఫ్ వాల్స్) విఫలం కావడంతోనే మేడిగడ్డ బరాజ్ కుంగిందని పేర్కొంది. బరాజ్‌లో ఇలాంటి బుంగలు మరిన్ని ఉండటానికి ఆస్కారముందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగవచ్చని హెచ్చరించింది. అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల సికెంట్ పైల్స్ నిర్మాణంలో సైతం ఇదే తరహా వైఫల్యాలున్నట్టు గుర్తించింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల వైఫల్యాలపై సుదీర్ఘ అధ్యయనం అనంతరం కమిటీ రూపొందించిన తుది నివేదికలో ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మేడిగడ్డ బరాజ్ డిజైన్లు, నిర్మాణాన్ని పరీక్షించాక ఎన్నో లోపాలను గుర్తించినట్టు కమిటీ తెలిపింది. నిర్మాణానికి ముందు నిర్వహించిన సైట్ పరిశోధనలు, మోడల్ స్టడీస్, హైడ్రాలిక్, స్ట్రక్చరల్ అండ్ జియోటెక్నికల్ డిజైన్, నిర్మాణం, నాణ్యత పర్యవేక్షణ, నిర్వహణ, పర్యవేక్షణతోపాటు బరాజ్ రక్షణకి సంబంధించిన అంశాల్లో లోపాలున్నట్టు నిర్ధారించింది. నిర్మాణ లోపాలకు తోడుగా బరాజ్ కింద బుంగలు ఏర్పడి ఇసుక కొట్టుకుపోవడం, దిగువ ప్రాంతంలోని అప్రాన్ సీసీ బ్లాకులు కొట్టుకుపోవడంతో 7వ బ్లాక్ కుంగిపోయి బరాజ్ పూర్తిగా నిరుపయోగంగా మారిందని కమిటీ స్పష్టం చేసింది. బరాజ్‌లోని ఇతర బ్లాకుల్లో సైతం ఇలాంటి లోపాలే ఉండవచ్చని అంచనా వేసింది. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల డిజైన్లు, నిర్మాణంలో లోపాలుండటం, సమస్యలు ఉత్పన్నం కావడంతో అవి కూడా దుర్బల స్థితిలో ఉన్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో మూడు బరాజ్‌లపై అన్ని కోణాల్లో సమగ్ర అధ్యయనం జరపాలని సిఫారసు చేసింది. బరాజ్‌లపై జరిపే పరీక్షలు, పరిశోధనల ఆధారంగా వాటి పునరుద్ధరణకు ప్రణాళికలు, డిజైన్లను రూపొందించి అమలు చేయాలని కోరింది.

# గగనతలం మూసివేసిన పాక్...

(మొదటి పేజీ తరువాయి)

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పౌరులు, పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న దౌత్యపరమైన చర్యలకు ప్రతిగా పాకిస్తాన్ గగనతల మూసివేత నిర్ణయం తీసుకుంది. వీసాల జారీని నిలిపివేయడం, సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం వంటి చర్యలను భారత్ ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్ తమ గగనతలాన్ని భారత విమానాలకు పూర్తిగా నిషేధించింది. ఎయిరిండియా విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఉత్తర అమెరికా, యూరప్, మధ్యప్రాచ్య దేశాలకు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే కొన్ని విమానాలపై ఈ ప్రభావం పడనుంది. ఇండిగో కూడా ఇదే విధమైన ప్రకటన విడుదల చేసింది. ప్రయాణికులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, ఎయిర్‌పోర్టుకు బయలుదేరే ముందు తమ విమాన ప్రయాణ సమయాలను, షెడ్యూళ్లను తప్పనిసరిగా సరిచూసుకోవాలని రెండు సంస్థలూ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశాయి. మంగళవారం పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో పౌరులు, పర్యాటకులు సహా 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. గత కొన్నేళ్లలో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన దాడి ఇదే. 2019 పుల్వామా దాడి తర్వాత దేశంలో ఇదే అతిపెద్ద ఉగ్రఘటన. ఈ దాడిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. దాడి జరిగిన సమయంలో సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ఆయన, వెంటనే భారత్‌కు తిరిగి వచ్చి, ఉగ్రవాదులను, వారి వెనుక ఉన్న శక్తులను వదిలిపెట్టేది లేదని, గుర్తించి శిక్షిస్తామని గట్టిగా హెచ్చరించారు. బీహార్‌లోని మధుబని సభలో ఆయన హిందీ నుంచి ఆంగ్లానికి మారి



చేసిన హెచ్చరిక, అంతర్జాతీయ సమాజానికి భారత్ ఇస్తున్న స్పష్టమైన సంకేతంగా విశ్లేషకులు భావించారు. అంతకుముందు, ప్రధాని సౌదీ నుంచి తిరిగి వస్తున్నప్పుడు ఆయన విమానం పాకిస్తాన్ గగనతలం మీదుగా కాకుండా, పక్క నుంచి రావడం గమనార్హం. పాకిస్తాన్ నుంచి ముప్పు పొంచి ఉందని భారత భద్రతా సంస్థలు ముందుగానే పసిగట్టి, ప్రధాని భద్రత దృష్ట్యా విమాన మార్గాన్ని మార్చినట్లు అర్థమవుతోంది.

# ముష్కర మూకలను మట్టిలో కలిపేస్తాం: ప్రధాని మోదీ

కేవలం నిరాయుధ పర్యాటకులనే కాదు, మనదేశాన్ని లక్ష్యంగా చేసుకొనే సాహసానికి ఒడిగట్టారని చెప్పారు. వారిని మట్టిలో కలిపేస్తామని స్పష్టంచేశారు. దేశంలో మిగిలిన ఉన్న ఉగ్రవాద శేషాన్ని తుదముట్టించే సమయం వచ్చిందన్నారు. ఆయన ఇంకా ఏం చెప్పారంటే...

**కుట్రదారుల వెన్నువిరచడం ఖాయం**

"మిత్రులారా.. బిహార్ గడ్డపై నుంచి మొత్తం ప్రపంచానికి చెబుతున్నా. ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్నవారు ఎక్కడ దాగి ఉన్నా సరే గుర్తించి, బంధించి, శిక్షిస్తాం. ప్రపంచం అంచుల దాకా వారిని వేటాడుతాం. కలలో కూడా ఊహించలేని విధంగా శిక్ష విధిస్తాం. ఉగ్రవాదులెవరూ తప్పించుకోలేరు. ముష్కర మూకలను చట్టం ముందు నిలబెట్టడం తథ్యం. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం కుట్రదారుల వెన్నువిరచడం ఖాయం. శిక్ష తప్పనిసరిగా ఉంటుందన్న సంగతి గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో మన దేశమంతా ఒకే మాటపై ఉంది. మానవత్వాన్ని విశ్వసించే వారంతా మన వెంటే ఉన్నారు. ఉగ్రవాదుల హేయమైన చర్య మనసున్న ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారికి దేశమంతా మద్దతుగా నిలుస్తోంది. ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదు. ఈ ప్రతికూల సమయంలో మనకు అండగా నిలిచిన ప్రపంచ దేశాల నేతలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా" అని ప్రధాని మోదీ అన్నారు. దేశమంతటా ఒకేలా ఆగ్రహావేశాలు ఉగ్రవాద దాడిలో ఎంతోమంది నష్టపోయారు. కొందరు తమ కుమారులను పోగొట్టుకున్నారు. మరికొందరు తమ సోదరులను, జీవిత భాగస్వాములను కోల్పోయారు. బాధితులు దేశవ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. బెంగాల్, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, బిహార్ తదితర రాష్ట్రాలకు చెందినవారు ముష్కరుల రాక్షసత్వానికి బలయ్యారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి దాకా దేశమంతటా ఆగ్రహావేశాలు, విచారం ఒకేలా వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి దారుణాలు ఇకపై జరగడానికి వీల్లేదు. వేగవంతమైన అభివృద్ధి కావాలంటే శాంతి, భద్రతలతో కూడిన పరిస్థితులు అత్యంత కీలకం.

# ప్రపంచానికి మోడల్‌గా తెలంగాణను చూపుతాం

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా శుక్ర, శనివారాల్లో సదస్సును నిర్వహించనున్న నేపథ్యంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి భట్టి గురువారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలైన అహింస, సత్యం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి అంశాలపై చర్చించేందుకు సుమారు 100 దేశాలకు చెందిన ప్రభుత్వాధినేతలు, ఎంపీలు, జాతీయ పార్టీల నాయకులు, కార్పొరేట్ దిగ్గజాలు, థింక్ ట్యాంకర్స్ మొత్తంగా 450 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అమెరికా, రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతున్న వేళ భారత్ ఎటువైపు మొగ్గు చూపకుండా అలీన విధానాన్ని ఎంచుకొని ముందుకెళ్లిందని భట్టి గుర్తుచేశారు. దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీగా కాంగ్రెస్ నిలబడిందని.. అలీన విధానాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ముందుకు తీసుకువెళ్లాయని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ దేశాల ప్రతినిధులను వివిధ అంశాలపై చర్చించేందుకు ఆహ్వానించిందని వివరించారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధి, వనరులు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించేందుకు ప్రత్యేక స్లాట్ కేటాయించామని తెలిపారు. ప్రపంచ పటంలో హైదరాబాద్‌ను నిలిపేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి ప్రతినిధులు రానుండటం తెలంగాణకు గర్వకారణమన్నారు. ఈ సదస్సు ద్వారా తెలంగాణ అభివృద్ధిని, ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని ప్రపంచానికి తెలియజేస్తామన్నారు. అనంతరం భారత్ సమ్మిట్ ఏర్పాట్లను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, డిప్యూటి సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ తదితరులు సమీక్షించారు.

**డెలివరింగ్ గ్లోబల్ జస్టిస్ ఇతివృత్తంతో..**

భారత జాతీయ కాంగ్రెస్ 140వ వార్షికోత్సవం, అలీనోద్యమానికి ఆధారమైన 1955 నాటి బందుంగ్ సదస్సు జరిగి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా డెలివరింగ్ గ్లోబల్ జస్టిస్ ఇతివృత్తంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సదస్సు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'న్యాయ్'ఆలోచన ఆధారంగా ఇది రూపొందింది. భారతీయ విలువలతో కూడిన న్యాయమైన, ఉదారవాద ప్రపంచ వ్యవస్థను నిర్మించే లక్ష్యంతో సదస్సు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు తొలిరోజు సదస్సులో స్వాగతోపన్యాసం చేయనుండగా రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రసంగాలు చేయనున్నారు. అనంతరం 'హైదరాబాద్ డిక్లరేషన్'ను ప్రకటిస్తారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరుడు మాధవరెడ్డి అరెస్టు

మాధవరెడ్డి నెల రోజులుగా పరారీలో ఉన్నారు. పట్టుకునేందుకు మదనపల్లెలో ఆయన నివాసం వద్ద సీఐడీ అధికారులు నిఘా పెట్టినప్పటికీ ఫలితం లేకపోయింది. చివరకు చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలం పెద్దగొట్టిగల్లు వద్ద తన ఫాంహౌస్‌లో ఉన్నారనే సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. అక్కడే కల్యాణ మండపం నిర్మించి అద్దెకు ఇస్తున్నారు. కల్యాణ మండపం అద్దెకు కావాలంటూ సీఐడీ డీఎస్పీ కొండయ్యనాయుడు బృందం ఆరా తీస్తూ మాధవరెడ్డిని వలపన్ని పట్టుకున్నారు. ఈ సమయంలో మాధవరెడ్డి తన సెల్‌ఫోన్లను నీటిలో పారేసే ప్రయత్నం చేయగా చాకచక్యంగా డీఎస్పీ పట్టుకొని తిరుపతి తరలించారు. అతని నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గతేడాది జులై 21న జరిగిన రెవెన్యూ దస్త్రాల దహనం ఘటనలో కీలక కుట్రదారుగా ఇప్పటికే మాధవరెడ్డిపై సీఐడీ అభియోగాలు నమోదు చేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో డీపట్టా, ఫ్రీహోల్డ్ భూముల అక్రమ క్రమబద్ధీకరణలు భారీ ఎత్తున జరిగాయి. ఇందుకు సంబంధించిన సాక్ష్యాలు దొరకకుండా ఆధారాలు ధ్వంసం చేయడం, అవినీతి దందాలు బయటకు రాకుండా తొక్కిపెట్టడంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరుడు మాధవరెడ్డి, పీఏ ముని తుకారాంలు కుట్రదారులని సీఐడీ దర్యాప్తులో తేలింది. మాధవరెడ్డి, పెద్దిరెడ్డి మధ్య సన్నిహిత సంబంధాలను నిరూపించేలా, ఘటనకు ముందు పలుమార్లు వారి మధ్య ఫోన్ సంభాషణలు జరిగినట్లు కాల్ డేటా రికార్డుల (సీడీఆర్) విశ్లేషణతో సీఐడీ వెల్లడించింది. ఈ విషయం ఇది వరకు అరెస్టయిన సబ్ కలెక్టర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ్ రిమాండ్ రిపోర్టులో స్పష్టంగా పేర్కొంది. ఇదే రిపోర్టులో పెద్దిరెడ్డి పాత్రను ప్రస్తావించింది. ఈ కేసులో మూడో నిందితుడిగా ఉన్న మాధవరెడ్డి ఘటన జరిగిన కొన్ని రోజులు పరారీలో ఉన్నారు. అనంతరం మదనపల్లెకు చేరుకుని బహిరంగంగా తిరుగుతూ ఓ రకంగా సవాలు చేస్తూ ప్రవర్తించారు. కీలక నిందితుడి ప్రవర్తనపై విమర్శలు వెల్లువెత్తాయి. కేసులో నాలుగో నిందితుడైన ముని తుకారాం ఘటన జరిగిన వెంటనే విదేశాలకు పారిపోయారు. విదేశాలకు వెళ్లినా ఆరు నెలలకు మించి అక్కడ ఉండరాదనే నిబంధన ఉన్నప్పటికీ ఎలా కొనసాగుతున్నారనే సందేహం వ్యక్తమవుతోంది. తుకారాం దేశంలోకి వస్తే కొన్ని కీలక విషయాలు బయటపడే అవకాశం ఉండటంతో అతన్ని రానీయకుండా చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

## ప్రతి పంచాయతీలో జాతీయ సమగ్రతా ప్రాంగణం

సమగ్రతా ప్రాంగణాలు నెలకొల్పాలని, అక్కడే జాతీయ స్తూపం నిర్మించాలన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గ్రామ పంచాయతీలు బలంగా ఎదగాలని.. ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్వయంతో ఐక్యంగా పనిచేయాలని.. అన్ని రంగాల్లో స్వయంప్రతిపత్తి సాధించాలని.. అభివృద్ధి, ఆకాంక్షలు కలగలిపి స్వర్ణ గ్రామాలుగా వెలగాలని ఆకాంక్షించారు. 'కూటమి ప్రభుత్వంలో చాలా ఇష్టంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను చేపట్టాను. 2 నెలల పాటు సమగ్ర పరిశీలన చేసిన తర్వాత అధికారుల సమావేశంలో నేను చెప్పింది ఒక్కటే.. ఏ పనికి ఎంత కేటాయింపు జరిగిందో అదే పనికి నిధులు ఖర్చు చేయాలి. పారదర్శకంగా పనులు జరగాలని.. ఎలాంటి మళ్లింపులు, వృథా ఖర్చులు లేకుండా పల్లెల్లో సౌకర్యాలు, వసతులు సమకూరాలని చెప్పాను. ఆ ప్రకారమే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి' అని తెలిపారు. సిబ్బంది బదిలీలు ఎన్నడూ జరగనంత పారదర్శకంగా జరిపామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో సమూల మార్పులు తీసుకొచ్చామని, దీని ఫలితమే సమష్టి కృషితో పల్లెల్లో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ విషయంలో ఎంతో కృషి చేస్తున్నారంటూ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, కమిషనర్ కృష్ణతేజకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లులు త్వరలోనే అందుతాయని భరోసా ఇచ్చారు. ఉపముఖ్యమంత్రి ఇంకా ఏం చెప్పారంటే.. 'నాకు పాలనాపరమైన అనుభవం లేకున్నా, ప్రజలకు మేలు చేయాలనే త్రికరణ శుద్ధి ఉంది. రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు నిధులు అందిస్తు న్నాం. గతంలో అవి కులాలు, రాజకీయాలు, వర్గపోరుతో సతమతమయ్యేవి. దీనిని క్రమంగా అధిగమిస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే సర్పంచ్‌ల ఆత్మగౌరవం నిలిపేలా జాతీయ పండుగలైన రిపబ్లిక్‌డే, ఆగస్టు 15కు ఖర్చు చేసేందుకు నిధులు పెంచాం. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు తగిన గౌరవం ఇస్తున్నాం. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్లక్ష్యం చేసింది. వాటి నిధులను ఇష్టానికి వాడేసింది.





# నిడదవోలు నియోజకవర్గంలో విభిన్న ప్రతిభావంతులకు ఉచిత ఉపకరణాల పంపిణీ

**నిడదవోలు, వజ్ర భారతి ప్రతినిధి, ఏప్రియల్ 24:** తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు నియోజకవర్గం లో పాఠశాల విద్యాశాఖ – సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 20 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేసిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్. సమిశ్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. విభిన్న ప్రతిభావంతులు సంపూర్ణ ధైర్యం, స్థైర్యంతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఉపకరణాలు అందుకున్న వారిలో పెరవలికి చెందిన ఆకుల వెంకట రామ చరణ్, ఎస్. నాగదిలీప్, కానూరుకు చెందిన టి.దేదీప్య, సబ్బితి వివేక్, ఉండ్రాజవరానికి చెందిన వీరమల్లు చేతన్ దుర్గ, గన్నామని గౌతమి, ఎంబి వెంకట తేజ, కె.పవన్ కుమార్, ఆర్ జోత్స్న సత్య, నిడదవోలు మండలానికి చెందిన బత్తిన అశ్విత్ కుమార్, బి లక్ష్మీ అర్షిత, పినిశెట్టి హర్షిణి, ఎం బాబు, బి. విజయ శ్రీ, కె.మౌనిక, జీవీ సూర్య ఈశ్వర వినయ్, ద్వారక పూజిత, సత్య ప్రకాష్, యాదోలు వరుణ్ తేజ్, డి. ఇలియా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ తో పాటు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లం గ్రామంలో కత్తులతో దాడి,పలువురికి గాయాలు





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్ర భారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు ఏప్రిల్ 24: ముమ్మిడివరం నియోజకవర్గంకాట్రేనికోన మండలంలోని అతి సమస్యాత్మక మత్స్యకార గ్రామం పల్లంలో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ.ఒకరిపై మరొకరు కత్తులతో దాడిచేసుకోగా ఏడుగురికి గాయాలు. కుటుంబాల మధ్య కక్షల నేపథ్యంలో ఘర్షణ జరిగిందని, రాజకీయ పార్టీల ప్రమేయం లేదని పోలీసులు గుర్తించారు. గాయపడ్డ క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అవినాష్ తెలిపారు.

# ఏఎస్ఆర్ నగర్ లో రెండో రోజు కొనసాగుతున్న భోజన శిబిరం




**పాలకోడేరు, వజ్రభారతి ,ఏప్రిల్ 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ఉండి నియోజకవర్గం లో పేదల ఇళ్ల పై చూపిస్తున్న ప్రతాపం. ప్రభుత్వభూములు ఆక్రమించుకున్న పెద్దలపై ఎందుకు చూపించటం లేదో ఎమ్మెల్యే వివరణ ఇవ్వాలని. ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మహిళ జిల్లా కన్వీనర్ జక్కం శెట్టి వెంకటలక్ష్మి డిమాండ్ చేశారు . పాలకోడేరు మండలం పాలకోడేరు గ్రామ శివారు అల్లూరి సీతారామరాజు నగర్ పేదల ఇల్లు కూల్చేసిన ప్రాంతాన్ని పర్యటించి భోజనం శాల వద్ద మహిళలతో కలిసి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఆదివారం చంద్రబాబు పుట్టిన రోజున ఏ ఎస్ ఆర్ నగర్ పేదలకు ఇచ్చిన కానుక ప్రజలు గుర్తించుకుంటారన్నారు. ఏఎస్ఆర్ నగర్ లో ఉన్న ప్రజలందరికీ ప్రత్యాన్మయం స్థలాలు ఇచ్చామని స్థానిక ఎమ్మెల్యే చెప్పటం సిగ్గు చెటన్నారు. ఇళ్లను తొలగిస్తూ ఉంటే మహిళలు అడ్డుపడితే మగ పోలీస్ ఎక్కడబడితే అక్కడ పట్టుకుని లాగేసి పడ వేయటం చట్టాన్ని దిక్కరించటమే అన్నారు. ఇప్పటికైనా పేదలకు జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని లేనియెడల తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు ఈ శిబిరంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ , సహాయ కార్యదర్శి శేషపు అశ్రియ్య ఇల్లు కోల్పోయిన పేదలు అందరూ కలిసి భోజనం చేసారు.

# బలుసుల్లంక గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సంబంవించిన అగ్నిప్రమాదం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్ర భారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు ఏప్రిల్ 24: ముమ్మిడివరం మండలం ఠాణేలంక పంచాయతీ పరిధిలో బలుసుల్లంక గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సంబంవించిన అగ్నిప్రమాదం లో ఓ తాటాకిళ్లు దగ్ధమైంది. వ్యవసాయ కూలీ అయిన చిన్నం ప్రసాద్ ,అతని భార్య పనులకు వెల్లగా,కార్మికులైన కుమారులు ఇరువురు తాపీ పనులకు వెళ్లారు. ఈ ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లెకపోవడంతో చుట్టు ప్రక్కల వారు ప్రమాదం గుర్తించే టప్పటికే మంటలు వేగంగా వ్యాపించి సర్వం దగ్దం కావడంతో కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగిలారు..స్థానిక యువకులు, అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపు లోకి తీసుకువచ్చారు. ఆస్తినష్టం సుమారు ఐదులక్షల వరకూ ఉంటుందని అంచనా..



# ప్రభుత్వ పాఠశాలలు 10



**మొగల్తూరు , వజ్రభారతి, ఏప్రిల్ 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** మండలంలోని గ్రామాల్లో ఉన్న పది జడ్పీ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 428 మంది విద్యార్థులకు 326 (76శాతం) మంది విద్యార్థులు ఉత్తీనత సాధించారని ఎంఈఓ యు శామ్యూల్ జాన్ తెలిపారు.

- శేరేపాలెం నిప్పులేటి కనకరత్నం తాతయ్య నాయుడు జట్టు పాఠశాలలో 30 మంది విద్యార్థులకు 21(70 శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. పాఠశాల ప్రథమ స్థానంలో ఎం ఎస్ డి ఎల్ సౌజన్య దొంగ ప్రణతిలు 559 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు.
- విప్పల వారి తోటలోనికి ఉన్నత పాఠశాలలో 45 మంది విద్యార్థులకు 25 (56 శాతం)మంది విద్యార్థులు, పాఠశాల ప్రథమ స్థానంలో కదలి ఓం సాయి మణికంఠ 550 మార్కులు
- పాతపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 19 విద్యార్థులకు 14( 74 శాతం) మంది విద్యార్థులు .

పాఠశాల టాపర్గా రేపు మౌనిక 561 మార్కులు.

- ముత్యాలపల్లి లో 159 మంది విద్యార్థులకు 128 మంది విద్యార్థులు 81 శాతం పాఠశాల ప్రథమ స్థానంలో బైనపాలెం చంద్రశేఖర్ 571 మార్కులు.( మండలం ద్వితీయ స్థానం.
- మొగల్తూరు లోని పెనుమత్స రంగరాజ జడ్పీ ఉన్నత పాఠశాల 86 /46 విద్యార్థులు 53 శాతం అయ్యారు. పాఠశాల టాపర్గా కొప్పనాతి శ్రీవల్లి 548 మార్కులు.
- జగన్నాధపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 30 /19 విద్యార్థులు 63 శాతం. సిహెచ్ వెంకటేష్ 517 మార్కులతో పాఠశాల టాపరు.
- నీటి తిప్పలని జట్టు పాఠశాలలో 16 / 11 మంది విద్యార్థులకు 69 శాతం పాఠశాల ప్రథమ స్థానంలో పి గాయత్రీ కుమారి 493 మార్కులు.

కాళీపట్నంలోని ఎట్లున్నది పాఠశాలలో 33 / 26 మంది విద్యార్థులు 79 శాతం. పాఠశాల టాపర్ వాతాడ వైశాలి 553 మార్కులు.

పేరుపాలెం లోని కొమ్మూరు సతీష్ జడ్పీ ఉన్నత పాఠశాల 59 /38 విద్యార్థులు 66 శాతం. గుత్తుల వాసవి పెద్దిలక్ష్మి 577 మార్కులు ( మండలం ప్రథమ స్థానం.)

- కేపీ పాలెం జట్టు ఉన్నత పాఠశాలలో 67 /44 విద్యార్థులు 66 శాతం. వీరమల్లు ఝాన్సీ ధాత్రి శ్రీ 562 మార్కులతో మండల తృతీయ స్థానంలో నిలిచారని ఎంఈఓ తెలిపారు.. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులను, సిబ్బందిని ఎం ఈ ఓ యు శామ్యూల్ జాన్ అభినందించారు.



అఖిల్ విద్యాసంస్థల్లో ఘనంగా

# మూడో వార్షికోత్సవ వేడుకలు

## ముఖ్య అతిధులగా డాక్టర్ విజయ,లాయర్ బుగత శివ

**ప్రత్తిపాడు,వజ్రభారతి,ప్రతినిధి,ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) ఏప్రిల్, 24:-**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు అఖిల్ విద్యాసంస్థల మూడో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రత్తిపాడు దేవర్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ విజయ,ఐలాజ్ కమిటీ సభ్యులు లాయర్ బుగత శివ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయ మాట్లాడుతూ సమాజం లో పిల్లలు అన్ని రంగాల్లో రాణించటానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాత్ర కీలకమైందని అన్నారు.పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరిస్తే సమాజం బాగుంటుందని అన్నారు.లాయర్ బుగత శివ మాట్లాడుతూ పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాత్ర ముఖ్యమైనది అని పేర్కొన్నారు.విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ అఖిల్ విద్యాసంస్థ సమాజానికి సమర్ధవంతమైన విద్యార్థులని ఉత్తమ పౌరునిగా తీర్చిదిద్దటానికి ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత, స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మెళ్ళ పుష్పలత,స్థానిక వ్యాపారవేత్త అనంతపల్లి శ్రీను ఉపాధ్యాయులు నాగశ్రీ, ప్రశాంతి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో వైసిపికి ఆదరణ తగ్గలేదు

**జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలు మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి**

**వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు**



ప్రత్తిపాడు, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ఎం. రాజశేఖర్) ఏప్రిల్, 24: ప్రజల్లో వైసీపీకి ఆదరణ తగ్గలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలు మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం వైయస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు.నియోజకవర్గంలో రౌతులపూడి మండలం రౌతులపూడి లో బొజ్జమాస్టారు, గుమ్మరేగుల వెంటూరి జయ బాబు, అన్నవరం గ్రామంలో వ్రతపురోహితులు పెండ్యాల సత్యనారాయణమూర్తి, ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా వైసీపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. మెరక చామవరం గ్రామంలో వైసీపీ నాయకుడు ఎమ్మిలి వీరబాబు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడడంతో వీరబాబును పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీకి సేవలు అందించాలని గిరిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వాసిరెడ్డి భాస్కర్ బాబు, వైస్ ఎంపీపీ సాయి, అడపా మురళి, సరమర్ల మధు, సర్పంచ్ రాపర్తి రామకృష్ణ, పులి మధు, వాసిరెడ్డి జమీల్, చింతకాయల సత్యనారాయణ, అంకం రెడ్డి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవయే మాధవ సేవ

## సత్య సాయి చూపించిన సేవ మార్గంలో నడుద్దాం.. అందరినీ ప్రేమించు ...అందర్నీ సేవించు

పుట్టపర్తి నారాయణ సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి,వజ్ర భారతి ఏప్రిల్ 24: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన సేవ మార్గంలో మనమంతా నడుద్దామని, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి లోని హిల్ హ్యూ స్టేడియంలో నిర్వహించిన,భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 14 వ ఆరాధనోత్సవాల కార్యక్రమానికి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ తోపాటు,సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు చక్రవర్తి , నాగనంద,మనోహర్ శెట్టి నీమీష్ పాండే తదితరులు హాజరయ్యారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన మహా నారాయణ సేవలో, భక్తులకు అన్న ప్రసాదం చీరలు నూతన వస్త్రాలులను సాయి మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు,ఆర్జే రత్నాకర్ , హిమ వాహిని హిమ వాహిని,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా వితరణ చేశారు. ఈ నారాయణ సేవా కార్యక్రమానికి, దేశ విదేశాల నుంచి సాయి భక్తులు భారీగా తరలివచ్చారు.అక్కడికి తరలివచ్చిన భక్తులకుసత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో, అన్నప్రసాద వితరణ నూతన వస్త్రాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్,ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా వితరణ చేశారు.





**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవి సత్రంలో భక్తులకు అన్న వితరణ**

అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి ఎన్పీఐ రోడ్డులోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో,వాసవి కన్యకాపరమేశ్వరి సత్రంలో సత్యసాయి ఆరాధనోత్సవాలు సందర్భంగా, భక్తులకు ఏర్పాటు చేసిన ఉచిత అన్న వితరణ కార్యక్రమానికి %ఓ%ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కోటా సత్యం, విద్యాసాగర్, నరేంద్ర ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల పిల్లలకు అభినందనలు

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం, వజ్రభారతి, ఏప్రిల్ 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ఏలూరు జిల్లాలో ఆగిరిపల్లి మండలంలో రాష్ట్రస్థాయి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు పశ్చిమగోదావరి జిల్లా కార్యాలయము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించి మాట్లాడుతూ దివ్యాంగుల పిల్ల తల్లిదండ్రులు పిల్లల్లో లోపాన్ని చూడవద్దని వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించి చదివించాలని ప్రభుత్వం దివ్యాంగుల పిల్లలకు ఉద్యోగాలను పరీక్షల్లోనూ రాయితీలు కల్పించిందని భవిత కేంద్రంలో దివ్యాంగుల పిల్లలకు సమగ్ర శిక్ష ద్వారా ఉచితంగా సేవలు అందిస్తున్నారని దివ్యాంగుల పిల్ల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని వివిధ క్రీడల్లో దివ్యాంగుల పిల్లలు రాణించటానికి కృషిచేసిన ప్రత్యేక ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి శ్యాంసుందర్, సహిత విద్య సమన్వయకర్త సిహెచ్ సుబ్రహ్మణ్యం దివ్యాంగుల పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేలా వారు చేసిన దాడి దారుణం



**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి** :తణుకు , ఏలూరు జిల్లా సాక్షి కార్యాలయంపై దాడి హేయమైన చర్య. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేలా వారు చేసిన దాడి దారుణమైనదని ఆల్ ఇండియా పూలే అంబేద్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపకఅధ్యక్షులు న్యాయవాది పొట్ట సురేష్ డిమాండ్ చేశారు. అధికారం అండతో ఇలా చెలరేగిపోవడం సరికాదు. అధికారం శాశ్వతం కాదు అన్నది వాళ్ళు గుర్తుంచుకోవాలి. ప్రజాస్థాయిలో ప్రజల పక్షాన నిలబడే పత్రిక స్వేచ్ఛను భంగం కలిగించడం వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## రౌతులపూడి మండలంలో పలువురిని పరామర్శించిన ముద్రగడ

రౌతులపూడి, వజ్ర భారతి ప్రతినిధి సలీమ్, ఏప్రియల్ 24 : రౌతులపూడి మండలం లోని ఈ రోజు వైఎస్ఆర్సిపి ప్రత్తిపాడు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ గిరి పర్యటించారు. మండలంలోని మెరక చామవరం లో వైఎస్ఆర్సిపి కార్యకర్త ఎమ్మిలి వీరబాబు అనారోగ్యంతో బాధపడడంతో వీరబాబు ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రౌతులపూడిలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వాసిరెడ్డి శివ వాళ్ల నాన్న వాసిరెడ్డి బొజ్జ మాస్టర్ ఇటీవల కాలంలో కాలం చేయడంతో వాసిరెడ్డి శివను పరామర్శించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరి బాబు ఘన నివాళు లర్పించారు. అనంతరం మండల కార్యకర్తలతో కొంచెం సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో, రౌతులపూడి మండల వైస్ ఎంపీపీ సూరిశెట్టి రాజా తిరుమలరాయులు, గుమ్మరేగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ పులి మధు వాసిరెడ్డి జమీల్, వాసిరెడ్డి భాస్కర బాబు, కో ఆప్షన్ నెంబర్ చింతకాయల వీర వెంకట సత్యనారాయణ, సతీష్ మరియు రౌతులపూడి మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పినపళ్ల కు రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు

### అమరావతిలో అవార్డు అందుకున్న సర్పంచ్ సుభాష్




**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 24:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపళ్ల గ్రామపంచాయతీకి రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు దక్కింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేటగిరిలకు సంబంధించి పలు పంచాయతీలకు ఈ అవార్డులను జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా అమరావతిలో గురువారం అందించారు. పేదరిక నిర్మూలన, జీవనోపాధి విభాగంలో పినపళ్లకు ఈ అవార్డు దక్కింది. పంచాయతీరాజ్ రూరల్,డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశి భూషణ కుమార్ , పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ ల చేతుల మీదుగా సర్పంచ్ సుభాష్ తో పాటు గ్రామ కార్యదర్శి షణ్ముఖ వీర్రాజు ఈ అవార్డును అందుకున్నారు. 2021 లో ప్రతిష్ఠాత్మంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి సుభాష్ సర్పంచ్గా గెలుపొందారు. అప్పటి నుంచి పినపళ్ల గ్రామాభివృద్ధికి విశేష కృషిచేస్తూ వస్తున్నారు. ఇప్పటికే లక్షలాది రూపాయలతో గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లారు. యువకుడైన సుభాష్ తనకున్న రాజకీయ పరిజ్ఞానంతో పాలకులు,ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ గ్రామాభివృద్ధికి తగిన నిధులు రాబట్ట గలుగుతున్నారు. గత రెండు ఏళ్లుగా ఈ గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించి పలు సర్వే బృందాలు ఆ గ్రామం వచ్చి పరిశీలించాయి. చివరకు అభివృద్ధితో పాటు ఆ గ్రామ పరిధిలో గల ఓఎన్జిసి, ఫ్యాక్టరీ ద్వారా జీవనోపాధి అవకాశాలు మెరుగు పడడంతో ఆ విభాగం నుంచి ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డు రావడానికి సహకరించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, ఆలమూరు ఎంపీడీవో, ఇన్ఛార్జి డిఎల్పిఓ ఎ. రాజు, ఇతర అధికారులకు,ఓఎన్జిసి, ఫ్యాక్టరీ యాజమాన్యానికి, గ్రామస్తులకు సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన

**బర్ల వారి వివాహ వేదికలో పాల్గొన్న మురళీరాజు**



ప్రత్తిపాడు, వజ్ర భారతి, ప్రతినిధి,(ప్రత్తిపాడు, నియోజకవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) ఏప్రిల్, 24:- ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో బర్ల త్రిమూర్తులు కుమారుడు వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అండ్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కిలాడి బాబ్జి,బొల్లు నాగేశ్వరరావు,కోన బాబ్జి,జువ్వల దొరబాబు,నల్ల వెంకటేష్,బర్ల సూరిబాబు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మేడిశెట్టి సూర్య కిరణ్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన వారికి ఘన నివాళి...

శంఖవరం, వజ్రభారతి ప్రతినిధి సలీమ్, ఏప్రియల్ 24 : మండలంలోని కత్తిపూడి గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ ఆధ్వర్యంలో ఇటీవల ఉగ్రవాదులు కాల్పుల్లో మృతుని చెందిన వారికి కన్నీటి నివాళి అర్పించి, సత్య దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి కూడా చైర్మన్ తుమ్మల రామస్వామి, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడిశెట్టి సూర్యకిరణ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో జరిగిన సంఘటన చాలా బాధాకరమని ఈ ఘటనను రాష్ట్రంలో మొత్తం అందరూ ఖండించాలని సూర్యకిరణ్ అన్నారు. మా అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులు సంతాపదినాలు ప్రకటించామని, మొదటిరోజు ప్రత్తిపాడు లో కొవ్వొత్తుల నిరసన తెలిపామని రెండవ రోజు ఈ రోజు ఈ సత్య దీక్ష చేపట్టామని సూర్య కిరణ్ అన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన వారందరికీ మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని బాబి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శంకవరం మండల అధ్యక్షుడు గాడ్ సుభాష్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ కరణం సుబ్రహ్మణ్యం, శంకవరం జనసేన నాయకులు మేకల కృష్ణ, రౌతులపూడి మండలం ఎంపీటీసీ గాదిరాజు బాబు, రౌతులపూడి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి%ఓ% రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ సలీం, కాకినాడ జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పక్కుర్తి సుభాష్, నిర్గా నాగ సత్యనారాయణ, రామ్ శెట్టి అర్జున్ రావు, మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతోన్మాదుల పిరికిపందల చర్యలను ఖండిస్తున్నాం

**మారువేషంలో పదిమంది వచ్చి అమాయకుల ప్రాణాలు బలితీసుకున్నంత మాత్రాన జాతి సమైక్యతను దెబ్బ తీయలేరు...**

**జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు శ్రీనివాస్**



**రావులపాలెం, వజ్రభారతి, ఏప్రిల్ 24:** జమ్ముకాశ్మీర్ లో పర్యాటకులు మీద జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ మృతులకు సంతాపం తెలియజేసారు .ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మూడు రోజుల సంతాప దినాలు పిలుపుతో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున రెండోవ రోజు గురువారం నాడు రావులపాలెం సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గం బండారు శ్రీనివాస్ మౌనదీక్ష చేపట్టారు. భాదితుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ దేశం మొత్తం ఐక్యతను స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యతను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొక్కా ఆదినారాయణ, రావులపాలెం మండల అధ్యక్షులు తోట స్వామి, చేకూరి కృష్ణంరాజు, సూరపురెడ్డి సత్యనారాయణ, కంఠంశెట్టి సత్య ప్రసాద్, బండారు బాబీ, అంబటి కిషోర్, ఓదూరి శివ, గారపాటి శ్రీనివాస్ చౌదరి, సలాది జయప్రకాశ్, కొత్తపల్లి నగేష్, తమ్మన భాస్కర్ రావు, పడాల అమ్మిరాజు, అంబటి మణికంఠ, గీదా వెంకటేష్, వెత్సా సత్యనారాయణ, గంధం సూరిబాబు, గుర్రాల సతీష్, వంశీబెన్, గండ్రోతు దుర్గాదేవి, నామాల ఏసు, విప్పగుంటి సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో మృతులకు సంతాపం తెలిపిన ఎమ్మెల్యే సత్యానందరావు




రావులపాలెం, వజ్రభారతి, ఏప్రిల్ 24: కాశ్మీర్ పహల్ గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి వాడపాలెం కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సంతాప సభ నిర్వహించారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.దాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు.అలాగే మృతుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సత్యానందరావు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రాగునీరు అందించండి మహాప్రభో .. గ్రామస్తులు ఆవేదన

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి అడుగడుగునా ఆటంకాలు

### త్రాగునీరు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శిలగా నిలిచిపోయిన మంచినీటి పథకం

### వాటర్ ట్యాంక్ నిమిత్తం త్వరలో గ్రామసభ ఏర్పాటు చేస్తాం .. ప్రజల అభిప్రాయం మేరకే నిర్మాణం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కనకారావు వివరణ





వీరవాసరం , వజ్రభారతి, ఏప్రిల్ 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : గ్రామంలో గత నాలుగు రోజులుగా త్రాగునీరు ఇబ్బందులు గురవతూ .. త్రాగునీరు అందించండి మహా ప్రభువు అని మడుగుపోలవరంలో 20 కుటుంబాల చెందిన మహిళలు గగ్గోలు పెడుతున్నారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాల పక్కన 2002 అక్టోబర్ 4 వ తేదీన అప్పటి ఎమ్మెల్యే అల్లూ వెంకట సత్యనారాయణ 40,000 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకును గ్రామస్తులకు అందుబాటులో ఉంచారు . అప్పటినుండి గ్రామస్తులకు త్రాగునీరు అందించండం జరుగుతుంది. ప్రస్తుతం ఈ ట్యాంక్ శిధిలావస్తుకు చేరుకుందని గ్రామస్తులు చెప్తున్నారు. 2018 సంవత్సరంలో అప్పటి జడ్పిటిసి పొలిదాసు శంకుస్థాపన చేశారు. కానీ అప్పటి నాయకత్వం బాధ్యత నీరు కారణంతో పనులు ముందుకు సాగలేదని గ్రామస్తులు చెబుతున్నారు. తర్వాత ప్రజలకు త్రాగునీరు అందించేందుకు అధికారులను ఆదేశించి సచివాలయం వెనుక ఉన్న స్థలంలో ట్యాంకు నిర్మాణానికి సంబంధిత అధికారులు అనుకూలంగా ఉంటుందని చెప్పడంతో 2024 సెప్టెంబర్ 30వ తేదీన స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)రూ 39 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా పథకం పునరుద్ధరణ చేశారు. గాని పనులకు కొంతమంది నాయకుల అండతో ఆటంకం కలగడంతో ఎక్కడి గొంగళి అక్కడే నిలిచినట్లు ప్రజలు చెబుతున్నారు. ప్రస్తుతం గత నాలుగు రోజులుగా ప్రజలకు త్రాగునీరు ఇబ్బందులు కలవడంతో త్రాగునీరు ఇప్పించడంలో గ్రామ సర్పంచి బోణం వెంకట పరమేశ్వరరావు స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా గ్రామ ఇంచార్జ్ కార్యదర్శి పి మురళి ని ఈ విషయంపై వివరణ కోరదామని ప్రయత్నించగా అందుబాటులో లేకపోవడం ఆయన స్పందించలేదు. ఇదే విషయంపై ఎంపీడీవో కె కిరణ్ కుమార్ ను వివరణ కోరగా గ్రామంలో ప్రజలకు తాగునీటి సమస్య ఉందని తెలుసు అన్నారు. ఈ విషయంపై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కనకారావు ను వివరణ కోరగా చాలాకాలంగా సమస్య ఉందని స్థలాన్ని సేకరించినప్పటికీ స్థలంలో నిర్మాణానికి విసులుబాటు లేక విషయాన్ని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు దృష్టికి తీసుకు వెళ్ళామని రేపు వెంటనే అనుకూలంగా ఉన్న స్థలాన్ని సేకరించి నిర్మాణం చేయాల్సిందిగా ఆదేశించారని తెలిపారు. ఈ సమస్య ఉన్నప్పటికీ త్వరలో గ్రామాల్లో గ్రామ సమస్యలపై సభ ఏర్పాటు చేసి అభిప్రాయం మేరకు నిర్మాణం చేపడతామని తెలిపారు.

# పోషణ పక్వాడా పౌష్టికాహార పక్షోత్సవాల్లో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు



ఆకివీడు , వజ్రభారతి,ఏప్రిల్ 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : పౌష్టికాహారం, ప్రశాంతతో మంచి ఆరోగ్యమైన బిడ్డ జన్మానికి తోడ్పడుతాయని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘు రామకృష్ణంరాజు అన్నారు. గురువారం ఆకివీడు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు మహిళా అభివృద్ధి స్త్రీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ పక్వాడా పౌష్టికాహార పక్షోత్సవాల్లో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ సినీ నటులు రావు రమేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘు రామకృష్ణంరాజు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, తల్లి ద్వారా బిడ్డకు అందుతుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. గర్భిణీలు, చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించేకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నాయన్నారు. గర్భిణీ సమయంలో మంచి విశ్రాంతితో పాటు, శ్రావ్యమైన సంగీతాన్ని వినడం, దైవచింతనను కలిగి ఉండటం మంచి ఆరోగ్యవంతమైన బిడ్డలు జన్మించడానికి దోహదపడుతుందన్నారు. ఆకువీడు ప్రభుత్వ ఆసుపత్రిని లక్షలాది రూపాయలను ఖర్చుచేసి అభివృద్ధి చేయడం జరిగిందని, దురదృష్టవశాత్తు ప్రసూతి వైద్యులు లేకపోవడం చాలా ఇబ్బందికరమైన విషయం అన్నారు. ఈ విషయమై వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో డాక్టర్ నియామకానికి మాట్లాడటం జరిగిందని, ఒక వారం లోపుగా ప్రసూతి వైద్యరాలు ఆకువీడు ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ అవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మహిళలకు ఇబ్బంది ఉన్న తనకు తెలియజేయాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని, ఆరోగ్యవంతమైన బిడ్డల జన్మం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందజేయడంలో తోడ్పాటు అందిస్తున్న ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు అభినందనీయులన్నారు. తల్లి, పిల్లలు ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయన్నారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా పిల్లలు మెదడు బాగా అభివృద్ధి చెంది తెలివైన పిల్లలు జన్మిస్తారన్నారు. చివరిగా రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఐదు మంది చిన్నారులకు అన్న ప్రాసన, 20 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, ప్రముఖ సినీ నటులు రావు రమేష్, సిడిపిఓ వాణి విజయరత్నం, మోటుపల్లి ప్రసాద్, కూటమి నాయకులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, బాలింతలు, చంటి పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.




## పహల్ గామ్ ఉగ్రవాదదాడి ఒక పిరికి బంధ చర్య .. రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు

**ఆకివీడు, వజ్రభారతి, ఏప్రిల్ 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ఆకివీడులో గురువారం రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రముఖ సినీ నటుడు రావు రమేష్ పహల్ గామ్ ఉగ్రవాదదాడిని ఖండిస్తూ ఏర్పాటుచేసిన కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ పహల్ గామ్ ఉగ్రవాదదాడి ఒక పిరికి బంధ చర్య అని, దేశభద్రతకై భారతీయులందరూ ఐక్యంగా ఉండాలన్నారు. భారతదేశ సమగ్రతను ఏ ఒక్కరు దెబ్బతీయలేరని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఉగ్రవాది దాడిలో మరణించిన వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.

# స్వచ్ఛతలో శ్రీ సత్యసాయి జిల్లాకు ద్వితీయ స్థానం

### ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్ చేతన్

పుట్టపర్తి,వజ్ర భారతి ఏప్రిల్ 24:- జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా,స్వచ్ఛ ఆంధ్ర గ్రామీణ్ లో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు గాను, శ్రీ సత్యసాయి జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది.రాష్ట్రంలో తొలి స్థానంలో అనంతపురం జిల్లా ఉండగా, ద్వితీయ స్థానంలో శ్రీ సత్యసాయి జిల్లా నిలిచింది. ఈ మేరకు గురువారం విజయవాడలో జరిగిన, జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో,రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా,శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అవార్డు అందుకున్నారు.








## "పది"లో సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం విద్యార్థుల ప్రతిభ

ఓడి చెరువు,వజ్ర భారతి ఏప్రిల్ 24 :- బుధవారం వెలువడిన పదవ తరగతి పరిక్షా ఫలితాల్లో,మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం విద్యార్థులు,75% ఉత్తీర్ణత సాధించారు. వీరిలో హాస్టల్ టాపర్ గా,పి అజిత్ 570 మార్కులు సాధించి జిల్లా పరిషత్ పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచాడు. మిట్టపల్లి బిసి బాలుర వసతి గృహం నందు చదువుకునే విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలు 77% ఉత్తీర్ణత సాధించారు. వీరిలో మిట్టపల్లి హాస్టల్ మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ టాపర్ గా , కే వెంకటేష్ 567 మార్కులతో మొదటి స్థానంలో నిలిచాడు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను,హాస్టల్ వార్డెన్ రవీంద్రారెడ్డి,మరియు సిబ్బంది అభినందించారు.

## పహలగామ్ లో ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య. ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు

### ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా ఏరివేయాలి, బాధిత కుటుంబాలను ఆదుకోవాలి...




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్ర భారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు ఏప్రిల్ 24, అమలాపురం పట్టణంలో జమ్ము కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి బాధాతప్త హృదయంతో నివాళులు అర్పిస్తున్నా అమలాపురం హైస్కూల్ సెంటర్ నుండి పట్నంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులు దాడి అమానవీయం, హేయమైన చర్యలు మానుకోవాలని నినాదాలు చేశారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి...ఉగ్రవాదాన్ని ప్రోత్సాహించే దేశాలపై ప్రపంచవ్యాప్తంగా. కఠినమైన ఆంక్షలు విధించాలి.. ఈ కార్యక్రమంలో నాయకులు కుడిపూడి త్రినాధరావు. ముంగర ప్రసాద్. సాయి రాజు. రవణం వేణుగోపాలరావు. కట్టుజో రాము. టేకి సత్య శివ. చప్పిడి శోభన్ బాబు. షకీలా. న్యాయవాది అచ్యుత్ రావు. తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడిని వదిలించుకున్న కుటుంబ సభ్యులు

### అనారోగ్యంతో ఉన్న వృద్ధుడిని చెట్టు కింద వదిలేసిన కుటుంబ సభ్యులు

### అక్కున చేర్చుకుని ఆర్డిటికీ తరలించిన పోలీసులు

### శబాష్ పోలీస్ అంటూ ప్రజల ప్రశంశలు



**బత్తలపల్లి,వజ్ర భారతి ఏప్రిల్ 24:** అనారోగ్యంతో ఉన్న వృద్ధుడిని వదిలించుకొని,కుటుంబ బాంధవ్యాలు రోజు రోజుకి క్షీనిస్తున్నాయనడానికి నిదర్శనమే, బత్తలపల్లి మండలంలో జరిగిన విషాద ఘటన.సమాజంలో రోజురోజుకు మానవత్వం మంట కలిసిపోతుంది.కన్నవారో, బంధువులో అనారోగ్యంతో ఉన్న వృద్ధుడిని రోడ్డు పక్కన చెట్టు కింద వదిలేసి చేతులు దులిపేసుకోగా, విషయం తెలుసుకున్న పోలీసులు అక్కున చేర్చుకుని,చికిత్స నిమిత్తం ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు,మండలలోని మాల్యవంతం గ్రామ సమీపంలోని నార్పలకు వెళ్లే రహదారిలో, ఓ చెట్టు కింద గుర్తు తెలియని వృద్ధుడిని వదిలిపెట్టి వెళ్ళారనే సమాచారాన్ని ,బత్తలపల్లి ఎస్సై సోమశేఖరకు అందించారు.వెంటనే ఎస్సై,కానిస్టేబుల్ అనిల్ కుమార్, హోంగార్డ్ నరసింహులును ఆ ప్రాంతానికి పంపి, చెట్టు కింద నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుడిని 108 అంబులెన్స్లో ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించే విధంగా చర్యలు చేపట్టారు.సమాచారం తెలిసిన వెంటనే స్పందించి, హాస్పిటల్ కి తరలించి మానవత్వం చాటుకోవడంతో,బత్తలపల్లి పోలీసుల చొరవను అందరూ ప్రశంసించారు.ఈ సందర్భంగా కానిస్టేబుల్ అనిల్ కుమార్,హోంగార్డ్ నరసింహులను, సిబ్బందిని ఎస్ఐ సోమశేఖర్ అభినందించారు.

# అసమర్ధ పాలనతో అభివృద్ధిలో పదేళ్లు వెనక్కి

- చంద్రన్న పాలనతో గాడిలోకి అభివృద్ధి
- మార్టూరు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా
- చరిత్రలోనే కనీవిని ఎరుగని అభివృద్ధి
- ఇంటింటికి కులాయితో మంచినీరు
- ప్రతి గ్రామంలో సమస్యలపై స్పష్టత
- మార్టూరులో చెత్త సేకరణకు రిక్షాలు
- పంచాయతీలో చెత్తబుట్టల పంపిణీ
- వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసం
- రూ300 కోట్ల పనులు నిలిపిన వైసిపి ప్రభుత్వం
- సులబ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి



**బాపట్ల జిల్లా (వజ్ర భారతి)ఏప్రిల్ 24:** మార్టూరు పంచాయతీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, సమస్యలు, చేయాల్సిన అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం మార్టూరు గ్రామపంచాయతీ పరిధిలోని నూతన సులబ్ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీలో చెత్త సేకరణ రిక్షాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటికి చెత్తబుట్టలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపానన్నారు. కోట్లాది రూపాయల నిధులతో అన్ని రంగాలను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందన్నారు. రాష్ట్రంలో కోట్లాది రూపాయల పనులను ఎక్కడికక్కడ నిలిపివేశారని, దీంతో అభివృద్ధి పూర్తిగా నిలిచిందన్నారు.రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలతో చంద్రబాబు పనులను ప్రారంభిస్తే ఆ పనులు అన్నిటిని రద్దుచేసి అభివృద్ధికి ఆటంకం కలిగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన పర్చూరు నియోజకవర్గంలో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నిలిపివేసిన ఘనత వైసిపి దేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మళ్ళీ ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిలిచిన అభివృద్ధిని కొనసాగించేందుకు రాష్ట్ర పునర్నిర్మాణానికి సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారని వెల్లడించారు. నియోజకవర్గానికి ఇటీవల ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా వరాల జల్లు కురిపించారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ త్వరలో అమలవుతాయని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యపై పూర్తి అవగాహన స్పష్టత ఉందన్నారు. రాబోయే ఆ నాలుగేళ్లలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా అవసరాలను అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి పనులు అన్నిటిని పూర్తిచేసే బాధ్యత తనదేనన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికి కుళయి ద్వారా సురక్షిత నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మార్టూరు పట్టణంలో ప్రజలకు ఉపయోగపడేలా సులబ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మార్టూరుకు చెందిన శ్రీరామ్ రామయ్య గోవిందమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీరామ్ శేషగిరిరావు మార్టూరులో వాటర్ ప్లాంట్ కు రూ 2 లక్షల విరాళంను ఏలూరి చేతుల మీదుగా అందజేశారు.

**విద్యార్థులకు అభినందనలు...**

మార్టూరు శ్రీహర్షిని ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులను ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు ఇటీవల విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శాలువాతో సత్కరించి అభినందించారు. యాజమాన్యానికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించాలని యాజమాన్యానికి సూచించారు. 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించిన జొన్నలగడ్డ భాను ప్రత్యూష ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా అభినందించారు. 590 మార్కులు సాధించిన రావుల నీరజ్, 588 మార్కులు సాధించిన కృష్ణ కార్తీక్ ను ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. భవిష్యత్తు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.




## ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ శాంతి ర్యాలీ...

**తాళ్లపూడి, వజ్ర భారతి :** కాశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడి లో ప్రాణాలు కోల్పోయిన 28 మంది అమాయక పౌరులకు సంతాపం తెలియజేస్తూ, ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తూ మండల కేంద్రమైన తాళ్లపూడి లో ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాశ్మీర్‌కు విహారయాత్రకు వెళ్లిన వారి నిండు ప్రాణాలు బలి కావడం దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ నేపథ్యంలో, ఉగ్రవాదంపై ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని తెలియజేస్తూ, అమరులైన వారికి సంఘీభావం తెలుపుతూ తాళ్లపూడిలో బీజేపీ, టీడీపీ, మరియు జనసేన పార్టీల స్థానిక నాయకులు, ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలు ఈ నిరసన ర్యాలీ లో పాల్గొన్నారు. తాళ్లపూడి లోని ముఖ్యమైన వీధుల గుండా కొవ్వొత్తులను చేతబట్టుకుని ఈ ర్యాలీ సాగింది. రాత్రి సమయంలో కొవ్వొత్తుల వెలుగులో శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ముఖ్యంగా "ఖబడ్దార్ ఖబడ్దార్ పాకిస్తాన్ ఖబడ్దార్" అంటూ పాకిస్తాన్‌ను హెచ్చరిస్తూ నినాదాలు చేశారు. అమరులైన వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్డీఏ నాయకులు మాట్లాడుతూ, భారత్ ఎల్లప్పుడూ శాంతిని కోరుకుంటుందని, స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించాలని చూస్తుందని, కానీ ప్రత్యర్థి దేశాలు మాత్రం వికృతమైన చర్యలకు పాల్పడుతున్నాయని ఖండించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, మండల అధ్యక్షులు రామకృష్ణ, మండల జనసేన అధ్యక్షులు గంటా శివరామ కృష్ణ, ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలు బొర్రా శ్రీరామ మూర్తి, అడ్డ శ్రీరామ్ మోహన్, నక్కా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి హేయం

### వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు




ప్రత్తిపాడు, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) ఏప్రిల్, 24:- జమ్మూ కాశ్మీర్ లోని పహాల్ గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు నేతృత్వంలో పార్టీ శ్రేణులు శాంతి ర్యాలీ చేపట్టాయి. ప్రత్తిపాడు లో మెయిన్ రోడ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం సరైన బదులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ విచక్షణ రహితంగా పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి హేయమన్నారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఉగ్రవాద సంస్థలను అనిచివేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఇలాంటి దాడులు చేయడం ఎంతో హేయమైన చర్య అని ఈ దాడిలో అమాయకులు నిండు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. అసువులు బాసిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కిరాతకులను కఠినంగా శిక్షించాలన్నారు. దేశంలో ఇలాంటివి పునరావృతం కాకుండా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గొంతెత్తి నినదించాలన్నారు. తప్పు చేసిన వారిని అణిచివేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## మందిర నిర్మాణానికి భూమి పూజ



**తాళ్లపూడి, వజ్ర భారతి :** ప్రస్తుత సమాజం లో అకృత్యాలు పెరిగిపోయి, మానవతా విలువలు, ఆధ్యాత్మిక విలువలు దిగజారి పోతున్నాయని, వాటిని పునః స్థాపించినపుడే మానవులకు శాంతి లభిస్తుందని ఇస్కాన్ సంస్థ వ్యవస్థాపకులు ప్రభు పాదులు వారు తెలిపారని, శాంతి స్థాపనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని రాజమండ్రి ఇస్కాన్ ప్రతినిధి శ్యామానంద్ ప్రభు తెలిపారు.తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామం లో గోదావరి నది కి దగ్గరలో ఇస్కాన్ మందిరం నిర్మాణానికి భూమి పూజ జరిగింది. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ఇస్కాన్ ప్రతినిధి శ్యామానంద్ ప్రభు విచ్చేసి భూమి పూజ లో పాల్గొన్నారు. ప్రస్తుతం చిన్న ఆలయాన్ని నిర్మించి ఇస్కాన్ కార్యక్రమాలు చేస్తూ, పెద్ద దేవాలయ నిర్మాణానికి అడుగులు వేద్దామని అన్నారు. తాళ్లపూడి ఇస్కాన్ భక్తులు పాల్గొన్నారు.



## సోలార్ విద్యుత్ వినియోగించుకోండి

### మహిళా సంఘాలకు అవగాహన కార్యక్రమం

**తాళ్లపూడి, వజ్ర భారతి :** పి.ఎం.సూర్య ఘర్ పథకం లో చేరితే ఒక్క రూపాయి కూడా కరెంట్ బిల్ కట్టనవసరం ఉండదని తాళ్లపూడి ట్రాన్స్కో ఏ.ఈ శ్రీనివాస్ తెలిపారు. మండల సమాఖ్య కార్యాలయం లోఏ.పి.ఎం మంగాయమ్మ ఆధ్వర్యంలో మహిళ సంఘాలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు సోలార్ కరెంట్ కై ముందుకు రావాలని, ప్రభుత్వం ప్రకటించిన వేలాది రూపాయలు సబ్సిడీని తీసుకోవాలని, ఎస్సి, ఎస్టీ కుటుంబాలకు సోలార్ పూర్తి సబ్సిడీ తో లభిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో మండలం లోని వివిధ గ్రామాల వివోలు, సి.ఎలు, క్లస్టర్ సీసీ లు పాల్గొన్నారు.

## వాహన చోదకులకు మానవతా ఆధ్వర్యంలో సూచిక బోర్డులు ఏర్పాటు.

**తాళ్లపూడి, వజ్ర భారతి :** రోడ్ ప్రమాదాల లో ప్రజలు ప్రాణాలు కోల్పోవటానికి ఎక్కువ కారణాలు హెల్మెట్ ధరించక పోవటమే నని మోటార్ బైక్ నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించటం వల్ల చాలా మరణాలు తగ్గుతాయని తాళ్లపూడి ఎస్సై టి.రామ కృష్ణ పేర్కొన్నారు. తాళ్లపూడి మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవ లో భాగంగా హెల్మెట్ ధరించిన ప్రయాణం సుఖవంత మైనదని తెలియ చేస్తూ ముఖ్య కూడళ్లలో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారు. ప్రక్కిలంక ఆంజనేయ స్వామి ఆలయ సమీపం లో మూడు రోడ్ల జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు ను ఎస్సై ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై రామకృష్ణ, మానవత సంస్థ అధ్యక్షులు సురేష్, కార్యవర్గ సభ్యులు ప్రసాద్, రాజశేఖర్, నాగ భూషణ గుప్తా, హనుమంతరావు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## కాట్రావులపల్లి ఫిషర్ మాన్ సొసైటీ చైర్మన్ గా కాకరపల్లి కామేశ్వరరావుకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 24:-** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి ఫిషర్ మాన్ సొసైటీ ఎన్నికలు బుధవారం అర్ధరాత్రి వరకు జరిగాయి. ఈ ఎన్నికల్లో చైర్మన్ గా కాకరపల్లి కామేశ్వరరావు విజయం సాధించిన అనంతరం గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కామేశ్వరరావు అభినందించిన ఎమ్మెల్యే నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కామేశ్వరరావు ప్యానెల్ లోని 9 మంది డైరెక్టర్లు విజయం సాధించారు. వైస్ చైర్మన్ గా పల్లపాటి కామరాజు, సెక్రెటరీగా కానేటి కృష్ణలను ఎన్నుకున్నారు. విజయం సాధించిన డైరెక్టర్ల పేర్లు కాకరపల్లి కామేశ్వరరావు, కాటే గంగారావు, కానేటి కృష్ణ, చీకట్ల వీరభద్రరావు, పల్లపాటి కామరాజు, పులప కూర చందర్రావు, మాదబోయిన మురళీకృష్ణ, రొయ్య రాంబాబు, వల్లూరి సూరిబాబు విజయం సాధించారు. వీరందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్ గా విజయం సాధించిన కాకరపల్లి కామేశ్వరరావు ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## బిజెపి మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో ఉగ్రవాద దాడి మృతులకు నివాళులు



**కిర్లంపూడి, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ కే సాయి దుర్గ) ఏప్రిల్, 24:** జమ్మూ కాశ్మీర్ అనంత నాగ్ జిల్లా పెహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో 28 మంది పర్యాటకులు మరణించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉగ్రవాద చర్యలపై నిరసన తెలియజేస్తూ,ఉగ్రవాద దాడుల్లో మరణించిన వారికి కన్నీటి నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసేలా మూడు రోజుల పాటు కార్యక్రమాలు చేపట్టింది. దానిలో భాగంగా కిర్లంపూడి మండలంలో మండల పార్టీ అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో జగపతినగరంలో కొవ్వొత్తులతో ఉగ్రవాద దాడిలో మృతులకు కన్నేటి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం ..

**జిల్లా ఎస్పి అద్నాన్ నయీం అస్మి**

**గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేసి ముద్దాయిలకి కఠిన శిక్షలు పడేలా చేస్తున్న జిల్లా పోలీసులు...**




నరసాపురం, వజ్రభారతి, ఏప్రిల్ 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : టౌన్ పరిధిలో తలుపులు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి, సుమారు రూ 10,26,000 విలవగల నగదు, బంగారం మరియు వెండి అపహరించిన కేసులో తుది తీర్పు నరసాపురం అదనపు మొదటి జూనియర్ సివిల్ జడ్జి మొదటి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వెల్లడించినపేర్లు నరసాపురం పట్టణ ఎస్సై శ్రీ సుధాకర్ రెడ్డి అన్నారు.బాధితులకు, ఫిర్యాదుదారులకు ఖచ్చితమైన న్యాయం జరిగేలా సాక్ష్యాధారాలను సేకరించి, నేర నిరూపణ చేస్తున్నట్టు చెప్పారు. క్రైమ్ నెంబర్ 22/2023 యూ/ఎస్ 457 , 380 ఐపిసి ఆఫ్ నరసాపురం టౌన్ పోలీస్ స్టేషన్. పిర్యాది వివరములు ఇలా ఉన్నాయి కొప్పర్తి వెంకటరత్నం, తండ్రి: రామచంద్ర రావు, జోషుల వారివీధి, 10వ వార్డు, నర్సాపురం పట్టణం.నిందితుల వివరములు ఇలా ఉన్నాయి కోత్తపల్లి నరేష్, తండ్రి: వెంకన్న, వయసు: 34 సం.లు., కులం: రాజక , రుస్తుంబాద, నర్సాపురం టౌన్ . బీరా రమేష్, తండ్రి: వెంకటేశ్వరరావు, వయసు: 34 సం.లు., కులం: మాల, మసయ్యపేట, బిల్లకుదురు గ్రామం, కొత్తపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా.. గుబ్బల భాస్కర్, తండ్రి: నాగ పండు, వయసు: 34 సం.లు, కులం: శెట్టిబలిజ, వీవర్ కాలనీ, ప్రకాశ్ నగర్, నర్సాపురం.

**నేరం జరిగిన తేదీ , సమయం:-**

2023 జనవరి 15 వ తేదీ సాయంత్రం 07:00 గంటల నుండి 16 వ తేదీ ఉదయం 07:30 గంటల మధ్య రాత్రి సమయంలో

**కేసు నమోదు చేసిన తేదీ , సమయం:-**

2023 జనవరి 16 సాయంత్రం 05:15 గంటలకు కేసు వివరములు ఇలా ఉన్నాయి 2023 జనవరి 15 వ తేదీన ఫిర్యాది తన ఇంటిలో లేని సమయంలో, పైన తెలిపిన నిందితులు ఇంటిలోనికి ప్రవేశించి, రూ 10,26,000 విలువ గల నగదు, బంగారం , వెండి ఆభరణములు దొంగిలించుకొనిపోగా, ఫిర్యాదు ఆధారంగా అప్పటి నర్సాపురం పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్సై సుధాకర్ రెడ్డి2023 జనవరి 16 సాయంత్రం 05:15 గంటలకు క్రైమ్ నెంబర్.22/2023 యూ /ఎస్ 457 , 380 ఐపిసి కింద కేసు నమోదు చేశారు.కేసు దర్యాప్తులో భాగంగా, విశ్వసనీయ సమాచారం ఆధారంగా 2023 జనవరి 19 వ తేదీ ఉదయం 11:00 గంటలకు నర్సాపురం టౌన్ రుస్తుంబాదలోని కోతపల్లి నరేష్ ఇంటి ఇంటి వద్ద పైన తెలిపిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి,దొంగలించబడిన సొత్తును స్వాధీన పరుచుకొని, సాక్ష్యాలను సమీకరించి, న్యాయస్థానంలో 2023 జనవరి 31వతేదీన చార్జ్‌షీట్ దాఖలు చేసి, క్రైం నెంబర్.68/2023 పొందారు.సుదీర్ఘ విచారణ అనంతరం పైన తెలిపిన నిందితులపై మోపబడిన అభియోగాలు రుజువు కావడంతో ఈ నెల.24 తేదీన అదనపు మొదటి జూనియర్ సివిల్ జడ్జి , మొదటి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, నర్సాపురం జడ్జి శ్రీనివాస్ వారు తుది తీర్పు వెల్లడించడం జరిగిందని తెలిపారు

తీర్పు వివరములు:- ఏ-1: కొత్తపల్లి నరేష్ ఐపిసి 457 ప్రకారం, 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , రూ 1,000జరిమానా (జరిమానా చెల్లించని ఎడల మరో మూడు నెలల సాధారణ జైలు శిక్ష) ఐపిసి 411 ప్రకారం, 1 సంవత్సరం కఠిన కారాగార శిక్ష , రూ 1,000 రూపాయల జరిమానా (జరిమానా చెల్లించని ఎడల మరో మూడు నెలల సాధారణ జైలు శిక్ష)

**రెండు శిక్షలు ఒకేసారి కొనసాగుతాయి ఏ -2:** బీరా రమేష్ ఐపిసి 411 ప్రకారం, 1 సంవత్సరం కఠిన కారాగార శిక్ష , రూ 1,000 జరిమానా (జరిమానా చెల్లించని ఎడల మరో మూడు నెలల సాధారణ జైలు శిక్ష)

**ఏ. 3: గుబ్బల భాస్కర్**

ఐపిసి 411 ప్రకారం, 1 కఠిన కారాగార శిక్ష , రూ 1,000/ జరిమానా (జరిమానా చెల్లించని ఎడల మరో మూడు నెలల సాధారణ జైలు శిక్ష) పై కేసులో ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.ఎ. హమ్మెద్ తమ వాదనను వినిపించినారు. నర్సాపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. యాదగిరి ఆధ్వర్యంలో ప్రస్తుత ఎస్సైలు జయలక్ష్మి , ముత్యాల రావు ప్రాసిక్యూషన్ పర్యవేక్షించినారు.

## మన్యం వారి పాలెం వైసిపి నుండి

# పలువురు కార్యకర్తలు టిడిపిలో చేరిక

**టిడిపి కండువాలతో సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 24:** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోట్రు రాముడు, మాజీ సర్పంచ్ పోట్రు కృష్ణఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెందిన దళిత కార్యకర్తలు ఇండిగపల్లి శ్రీరాములు, ఇండిగ పల్లి రాంబాబు, తాతపూడి రాజు, కలిదిండి శరత్ కుమార్, కలిదిండి నాగేష్, మోరంపూడి అప్పలరాజు, ఆరుగోళ్ళు సంపత్ రావు, ఆరు గొళ్ళు వెంకటేష్ విలుసూరి రాజు, విలుసూరి పెద్ద అప్పారావు, విలుసూరి చిన్న అప్పారావు, విలుసూరి ప్రసాదరావు, కొల్లు లోవరాజు, వీరితోపాటు బీసీ నాయకులు బొడ్డు బైరాగి తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 మంది కార్యకర్తలు జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే నెహ్రూ టిడిపి కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే



జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో నియోజకవర్గం ప్రగతి పదంలో నడిపిస్తున్నారని వారి నాయకత్వంలో పనిచేయడానికి ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని తెలియజేశారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా ప్రజలకు అందిస్తున్న వారి నాయకత్వాన్ని బలపరుస్తూ పలువురు తెలుగుదేశం పార్టీలోకి ఆకర్షితులవడం శుభ పరిణామం అని పాత కొత్త కలయికలో పార్టీని బలోపేతం చేస్తూ గ్రామాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ముందు ఎర్రబాబు, బొడ్డు బుజ్జి, దేవర లోవ ప్రసాద్, మొగిలి రమణ, గాది పద్దరాజు, పోట్రూ వీర్రాజు, కొండ్రపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పై ఉండి ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించండి

## నేడు జిల్లా వ్యాప్తంగా నిరసనలకు సీపీఎం శ్రేణులకు, ప్రజలకు పిలుపు

## బెదిరిస్తే కమ్యూనిస్టులు బెదిరిపోరు..సిపిఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి. గోపాలన్

**భీమవరం, వజ్రభారతి,ఏప్రిల్ 24 , పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి:** ఉండి నియోజకవర్గంలో పేదల ఇళ్ల విధ్వంసానికి వ్యతిరేకంగా సిపిఎం చేస్తున్న న్యాయమైన పోరాటంపై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు స్పందించిన తీరు చాలా దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి జే ఎన్ వి గోపాలన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువ గట్లపై ఉన్న పేదల వల్లే మంచి నీరు కలుషిత మౌతున్నదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వారు కోరినట్లుగానే ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీ వేసి పరిశీలన చేస్తే వాస్తవాలు వెల్లడవుతాయి. ఇళ్ళు కట్టిస్తామని ప్రభుత్వం చెప్తుంటే రఘురామకృష్ణంరాజు కూల్చే పనిలో బిజీగా ఉన్నారు. ప్రభుత్వం ఆయన్ను నియంత్రిస్తుందా? కూల్చిన ఇళ్లకు ప్రత్యామ్నాయం చూపించాలని చెప్తున్న ప్రభుత్వం ఆ వివరాలు ప్రకటించాలి. ఇళ్లు కోల్పోయిన వారిని ఆక్కడికే తరలించ వచ్చు కదా? ఎందుకు రోడ్డు మీద పడేశారు? రోడ్డు మీద పడ్డ జనానికి కనీసం తాగే నీరు, తిండి, నీడ కల్పించ లేదు. ఇదేనా మానవత్వం? మంచి ప్రభుత్వం అంటే ఇదేనా అర్థం?డిప్యూటీ స్పీకర్ హోదాలో ఉంటూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శిపై ఆయన వాడిన భాష సభ్య సమాజం తల దించుకునేలా విధంగా ఉంది. వారి తిట్లు, శాపనార్థాల వల్ల కమ్యూనిస్టులకు పోయేదేమీ లేదు. ఆయన అసలు రూపమేమిటో ప్రజలకు అర్థమవుతుంది. బతికిపోయావ్ పో అంటూ చంపుతామన్న బెదిరింపు ధోరణితో మాట్లాడం సిగ్గుచేటన్నారు. తిట్టినా, చంపినా కమ్యూనిస్టులు బెదిరి పోరు. కానీ పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడతారు.అదే పాలకోడేరులో బడా భూస్వాముల ఆధీనంలో అక్రమంగా ఉన్న ప్రభుత్వ భూములు, కొబ్బరి చెట్ల గురించి మాట్లాడక పోవడం వారు ఎవరి తరపున మాట్లాడుతున్నారో అర్థ మవుతుంది.ప్రజలకిచ్చిన మాట ప్రకారమే తాను పని చేస్తున్నానని చెప్తున్న రఘురామ కృష్ణం రాజు గారు పేదల ఇల్లు కూలుస్తానని ఎప్పుడూ చెప్పారో వివరించాలి. రఘురామ కృష్ణంరాజు భాష, అహంకార వైఖరిని నిరసిస్తూ నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణాల్లో నిరసనలు, ఆందోళనలు తెలపాలని గోపాలన్ పిలుపునిచ్చారు. ఈ ఆందోళనలో సిపిఎం శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.





## ఉగ్రవాది దాడిలో మృతి చెందిన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాప సభ..

**కన్నీటి నివాళులర్పించిన పోలవరం కూటమి నాయకులు..**

**పోలవరం ఏప్రిల్ 24 (వజ్రభారతి):** కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాది దాడిలో హతమైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ గురువారంపోలవరం మండల కేంద్రంలో జనసేన పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోజనసేన పోలవరం మండలం ఉప అధ్యకులు తెలగంశెట్టి రాంప్రసాద్ , కొత్తూరు చెరువు నీటిసంఘం ప్రెసిడెంట్ పాదం ప్రసాద్ , జనసేన నాయకులు కొణతాల ప్రసాద్ , టిడిపి మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ , బిజెపి నాయకులు కరిబండి నాగరాజు, బొరగం వెంకటలక్ష్మి , గ్రంధి బాలకృష్ణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల సాయి కృష్ణమూర్తి , జనసేన వీర మహిళ మామిడిపల్లి స్వాతి , టౌన్ అధ్యక్షులు అనిశెట్టి రాధ్య , టిడిపి పోలవరం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పిల్లి నాగరాజు, పోతుల శ్రీను ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పహలగామ్ లో ఉగ్రవాదుల హత్యాకాండ దుర్మార్గ చర్య...

**రాష్ట్రఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు**

**ఉగ్రవాదుల ఘాతుకాన్ని భారతీయులందరూ తీవ్రంగా ఖండించాలి...**
**కొత్త కొండ బాబు**



**జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 24:-** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట జమ్ము కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి అశ్రు నివాళులు. అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు కొండబాబు జగ్గంపేట వారి కార్యాలయంలో మాట్లాడుతూ మతం పేరుతో ఉగ్రవాదులు ఈ దాడి చేయడం అమానవీయం, హేయమైన చర్య అని అన్నారు. ఈ దాడిలో జీవితాలు కోల్పోయిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి అని అన్నారు. మతాలకు, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు ఒక్కతాటిపైకి రావాలి. ఉగ్రవాదాన్ని ప్రోత్సాహించే పాకిస్థాన్ లాంటి దేశాలపై కఠినమైన ఆంక్షలు విధించాలి అని కొండబాబు కేంద్ర హోంశాఖ కోరారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడి మృతులకు కిర్లంపూడిలో ఘన నివాళులు అర్పించిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్

**కిర్లంపూడి లో జనసేన కన్నీటి నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ**

**కిర్లంపూడి, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 24:-** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి జమ్ము కాశ్మీర్ లోని పహల్గం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని హతమార్చడాన్ని ఖండించి, మృతులకు ఘన నివాళులు అర్పించిన జగ్గంపేట నియోజవర్గ జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేసి కిర్లంపూడిలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర నుండి సూర్యరామ సినిమా హాల్ వరకు జనసేన కన్నీటి ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఉగ్రవాదులు దాడిలో మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ అదేశాల మేరకు ఈరోజు కిర్లంపూడిలో జనసేన కన్నీటి నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించామని, పవన్ కళ్యాణ్ దేశం కోసం నిరంతరం తపించే వ్యక్తి అని అన్నారు. ఉగ్రవాదులు దాడి లో మరణించిన వారికి నివాళులు అర్పించామని రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగంపేట నియోజకవర్గ నాలుగు మండలాల జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ముస్లిం విద్యార్థులు విద్యారంగంలో రాణించాలి

### అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ

**బాపట్ల జిల్లా (వజ్ర భారతి) ఏప్రిల్ 24:** ముస్లిం విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని బాపట్ల అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ జానీ తెలిపారు .గురువారం సాయంత్రం అంజుమన్ మసీదు ప్రాంగణంలో పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు రహీమ్ జానీ మాట్లాడుతూ భవిష్యత్తులో తమ తల్లిదండ్రులు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల పురోగతికి బాటలు వేయాలన్నారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది జమ్రుద్ భాష మాట్లాడుతూ చదువులో పదవ తరగతి అనేది తొలిమెట్టన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో విద్యారంగంలో రాణించాలన్నారు .అంజుమన్ కమిటీ ముస్లింలకు చేస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు .డాక్టర్ మొహమ్మద్ అజ్మతుల్లా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన షేక్ జహూరా 600 మార్కులు గాను 593 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారన్నారు. కమిటీ ఇదే స్ఫూర్తితో విద్యార్థులను చేయూత అందించాలన్నారు. అనంతరం అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో 10 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముస్లిం విద్యార్థిని విద్యార్థులైన అమన్ అలీ ఖాన్, షేక్ షర్మిల, షేక్ ముస్కాన్ ,పటాన్ లియాకత్ ఖాన్ ,షేక్ షబీనాలను దుస్సాలువ, పూల గుచ్చాలతో సన్మానించి ఒక్కొక్కరికి రూ రెండు వేల నగదు బహుమతి తో పాటు నిఘంటువులను బహుకరించారు .ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్దుల్ కరీం ,సంయుక్త కార్యదర్శి మహమ్మద్ రఫీ ,ఉపాధ్యక్షులు బాజీవలి ,సభ్యులు అబ్దుల్ మజీద్, సత్తార్, ఖాసీం, షేక్ ఆదం,పెద్దలు షంషీ ఆజం, షేక్ ఆసిఫ్ ,జానీ, షేక్ సలీం, మహమ్మద్ ఖాన్, ముస్లిం సోదరులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

## తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ప్రోత్సాహం కూడా వీరి విజయానికి పునాదులు

### శాసనసభ్యులు నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా (వజ్ర భారతి)ఏప్రిల్ 24: బాపట్ల పట్టణం భీమవరం లోని శ్రీ చైతన్య పాఠశాల మొదటి బ్రాంచ్ విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో బాపట్ల పట్టణ స్థాయిలో అత్యధికంగా 600కు గాను 596 మార్కులతో శ్రీ ప్రణస్య , 595 మార్కులతో భువన కీర్తి, 594 మార్కులతో తనుజ నిలిచారు ఈ సందర్భంగా ఈ ముగ్గురిని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తమ నివాసంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల కృషితో పాటు తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ప్రోత్సాహం కూడా వీరి విజయానికి పునాదులని వారిని అభినందించారు. గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి ఫలితాల్లో బాపట్ల భీమా వారి పాలెంలోని శ్రీ చైతన్య పాఠశాల పేరు తమకు వినితమేనని ఆయన పాఠశాలే యాజమాన్యం ఉపాధ్యాయుల కృషి అనిరివచనీయమని మెచ్చుకున్నారు.ముందు రోజుల్లో కూడా మంచి మార్కులతో పాటు బాపట్ల పట్టణ క్యాతిని చాటేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెనాలి జోన్ కోఆర్డినేటర్ శ్రీ గోపిచంద్, డీన్ రవికుమార్, సి బ్యాచ్ ఇన్చార్జి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ...




**అమలాపురం,వజ్ర భారతి ఏప్రిల్24:** జమ్మూకాశ్మీర్ దగ్గర పేహల్గాం లోయలో ఉగ్రవాది దాడిలో అసువులు బాసిన యాత్రికులకు సంఘీభావం తెలుపుతూ కొవ్వొత్తుల తో శాంతి ర్యాలీ నిర్వహించి మరణించిన 26 మందికి ఆత్మశాంతి చేకూరాలని ది అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో గడియారం స్తంభం గాంధీ విగ్రహం వద్ద శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చాంబర్ అధ్యక్షులు బోణం సత్యవరప్రసాద్,మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల వినాయక రావు(గణేష్ ) సెక్రటరీ కొమ్మూరి వెంకటాచల ప్రసాద్,ట్రెజరర్ దొమ్మేటి సాయిబాబు,ముఖ్య సలహాదారులు నల్లా పవన్ కుమార్, కంచిపల్లి అబ్బులు,మోకా సుబ్బారావు, ఆశెట్టి ఆదిబాబు, వలవల శివరావు, అనుపోజు శ్రీను, నంద్యాల బుజ్జి, వర్రె బాబి, ద్వారంపూడి త్యనారాయణ రెడ్డి, నమ్మిన వీరబాబు, దేగల వెర్రయ్య,తేతలి సత్యనారాయణ రెడ్డి, మేడిచర్ల త్రిమూర్తులు, కఠోజు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# తాడిమళ్లలో విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

### నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి స్వయంగా పరామర్శించిన మంత్రివర్యులు కందుల దుర్గేష్”

### బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ

### విద్యుత్ శాఖ ద్వారా పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని వెల్లడి

నిడదవోలు, వజ్ర భారతి ప్రతినిధి, ఏప్రియల్ 24: తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం తాడిమళ్ల శివారులో కొబ్బరికాయలు కోస్తూ కరెంట్ షాక్ తో మృతి చెందిన కోలా ధనరాజు (22) కుటుంబ సభ్యులను మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించారు. వివరాల్లోకి వెళ్తే గురువారం మధ్యాహ్నం దినచర్యలో భాగంగా కోలా ధనరాజు యధావిధిగా కొబ్బరితోటకు వెళ్లారు. కొబ్బరికాయలు తీస్తూ కొబ్బరి ఆకు త్రీఫేస్ వైర్ మీద పడటంతో షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కోలా ధనరాజ్ మృతదేహాన్ని స్వయంగా పరిశీలించి పరామర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. విద్యుత్ శాఖ ద్వారా పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు.





చేతికి వచ్చిన కొడుకును కోల్పోయి తీవ్ర దుఃఖం లో ఉన్న కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విద్యుత్తు ప్రమాదాల్లో తరుచూ మానవులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు మనసును కలచివేస్తున్నాయన్నారు. బంగారు భవిష్యత్ ఉన్న యువకులు గోదావరిలో మునుగుతూ, ఇలా కరెంట్ షాక్ తో మృతి చెందడం బాధా కరం అని ఆవేదన వ్యక్తం చేసారు.. మృతి చెందిన యువకుడికి జనసేన సభ్యత్వం ఉన్నట్లు తెలిసిందని, పార్టీ తరపున సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటా అన్నారు. కొబ్బరి కార్మికులు విద్యుత్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరికి విద్యుత్ పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై ఉందన్నారు.

## ఉగ్రవాద దాడులకు కచ్చితంగా భారత్ సమాధానం చెబుతుంది

బాపట్ల జిల్లా ( వజ్ర భారతి)ఏప్రిల్ 24: కాశ్మీర్ పహల్గామ్ బైసరన్ వ్యాలి లో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని బాపట్ల నియోజకవర్గ ఎన్.డి.ఎ కూటమి ఆద్వర్యంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని బాపట్ల పట్టణంలోని చీలు రోడ్డు సెంటర్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ:-**

ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండ భారతదేశం మొత్తాన్ని కన్నీటి సముద్రంలో ముంచి వేసింది ఈ దాడిలో



28 మంది అమాయక టూరిస్టుల ప్రాణాలు కోల్పోయారని అన్నారు. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయ మైన చర్య ఉగ్రవాద దాడులకు కచ్చితంగా భారత్ సమాధానం చెబుతుంది. కాల్పుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారికి ప్రభుత్వంతో పాటు దేశం మొత్తం అండగా ఉంటుంది. మన దేశంలో ఉగ్రవాదానికి స్థానం లేదు, మానవాళికి వ్యతిరేకంగా జరిగే ఇటువంటి అనాగరిక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనమంతా ఐక్యంగా నిలబడదాం అని అన్నారు. మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడవలసిన సమయం ఇదేనని తెలిపారు. బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## సంపద సృష్టి పేరుతో బోల్తా

### పతకాలు లేకున్నా..అప్పుల వృష్టి

### మాజీ ఆర్థికమంత్రి బుగ్గన ఎద్దేవా

సంపద సృష్టి తక్కువ.. అప్పులు ఎక్కువ.. అంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సెటైర్లు వేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి.. అప్పు.. సంపద పరిస్థితి ఏంటి..? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేంద్రంలో మద్దతు ఉందని చెప్పుకుంటున్నారు. కానీ, ఎటువంటి మార్పు లేదని ఆయన దుయ్యబట్టారు. అప్పు అంత ఉంది.. ఇంత ఉందని ఎవరు నోటికి ఏదోస్తే అది చెప్తున్నారు.. మట్కా లెక్కల మాదిరి అప్పు లెక్కలు మాట్లాడుతున్నారని ప్రజలు అంటున్నారన్నారని బుగ్గన అన్నారు. సంపదను సృష్టిస్తామని చెబుతుంటే అనుభవం గల నేతలని ప్రజలు వారిని నమ్మారని ఆయన పేర్కొన్నారు. ఇక, వైసీపీ దిగిపోయే నాటికి 81400 కోట్ల పన్ను ఆదాయం ఉంటే.. మా కంటే తక్కువగా మీ ఆదాయం ఉంది అని బుగ్గన అన్నారు. మా కంటే 7.5 శాతం తక్కువగా కూటమి ప్రభుత్వం సంపద సృష్టి ఉంది.. సంపద సృష్టి తక్కువ.. అప్పులు ఎక్కువ చేసింది కూటమి ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు.. సామాన్య మానవుడి కోసం మేం పరిపాలన చేశాం.. వైసీపీ అప్పు చేసింది అంటారు.. మా కంటే అప్పు ఎక్కువగా చేసి ఎవరికి పెడుతున్నారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. జగనన్న ఉన్నపుడు ఉన్న పథకాలు రావడం లేదని విమర్శించారు. మీరు అధికారంలో ఉన్నా పథకాలు రాలే..? కానీ, సంపద అంతా ఎక్కడికి పోతుంది అంటూ కూటమి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయుటకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి...

### ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

బాపట్ల జిల్లా (వజ్ర భారతి) ఏప్రిల్ 24: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ పరిధిలోని కొత్త నందాయపాలెం మరియు నల్లమోతు వారి పాలెం గ్రామాలలో జరిగిన ప్రత్యేకమైన గ్రామ సభలలో పాల్గొని పంచాయతీ రాజ్ వ్యవస్త యొక్క ప్రాముఖ్యతను వివరిస్తున్న ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, రాజ్యాంగ బద్ధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిపాలనా సౌలభ్యం కోసం మన పూర్వీకులు ప్రవేశపెట్టిన పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసుకోవటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి అని కోరారు. ప్రజారంజక పరిపాలన కొనసాగించిన కొంత మేధావులు పరిపాలనను ప్రజలకు చేరువ చేయటం కోసం కొన్ని సంస్కరణలు తెచ్చారు అని, అలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేసి పంచాయతీ రాజ్ వ్యవస్థను దృఢంగా తయారు చేసిన నాయకులను వారికి సహకరించిన అధికారులను గుర్తించుకోవటం మన బాధ్యత అని తెలియ జేశారు.



ఆనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు మండలాల వ్యవస్థను తీసుకువచ్చి పరిపాలనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు అని కొనియాడారు. అదేవిధంగా గత ప్రభుత్వం సమయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పంచాయతీ రాజ్ వ్యవస్థలో పెను మార్పులు తీసుకుని వచ్చి, ప్రజల ముంగిట్లో పరిపాలనను అందించటం కోసం సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టడం అభినందించదగిన విషయం అని కూడా తెలియ జేశారు. 2010 ఏప్రిల్ 24 వ తేదీన స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రవేశ పెట్టిన పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో జరుపుకోవటం విశేషం గా చెప్పుకోవచ్చు. ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్ శాఖా మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయటం కోసం చేస్తున్న కృషి సంతోష దాయకం అని కొనియాడారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు మరియు గ్రామస్తులు సమన్వయం చేసుకుంటూ పంచాయతీల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి, సభాకార్యక్రమంలో పాల్గొన్న అందరికీ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో కొత్త నందాయపాలెం సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి, సెక్రెటరీ మురళీ రెడ్డి, నల్లమోతు వారి పాలెం సెక్రెటరీ పి వేంకటేశ్వర రావు, గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు, టీడీపీ ఇన్చార్జి మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడి వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన మేడ్చల్ జిల్లా

కుత్బుల్లాపూర్ వజ్రభారతి న్యూస్, ప్రతినిధి : ఆకుల కరుణ, ఏప్రిల్ 24: జమ్ము కాశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి దేశాన్ని తీవ్రంగా కలిచివేసింది. ఈ దాడిలో అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం హృదయవిదారకంగా మారింది. దేశవ్యాప్తంగా తీవ్ర స్పందనలతో పాటు, తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాల ప్రజలు నిరసనల్లో పాల్గొన్నారు. మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, మల్లాపూర్ ప్రాంతాల్లో వేలాదిమంది రోడ్లపైకి వచ్చి క్యాండిల్ ర్యాలీలు నిర్వహించారు. చేతుల్లో మెరిసే మెళకువలతో, నోళ్లలో నినాదాలతో ప్రజలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ధ్వని చేశారు. "ఉగ్ర మూకలను అంతం చేయాలి," " కడగొట్టిన దాయాదికి బుద్ధి చెప్పాలి" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసనల్లో యువత నుంచి వృద్ధుల వరకు పాల్గొనడం గమనార్హం. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదని, ఈ దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా గట్టిగా శిక్షించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. ర్యాలీల్లో జాతీయ



జెండాలతో పాటు వీరభోగ వసుందర నినాదాలు ప్రతిధ్వనించాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దేశవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ అమలులోకి రావాలని పలువురు అభిప్రాయపడ్డారు. శాంతి స్థాపనకు పౌరులు ఇలా గళం విప్పడం దేశీయ చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది.

# ఈత సరదా విషాదంగా మారింది జగద్గిరిగుట్టలో విద్యార్థి మృతి

కుతుబుల్లాపూర్ వజ్రభారతి న్యూస్, ప్రతినిధి:ఆకుల కరుణ,ఏప్రిల్ 24: జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు వెళ్లిన డిగ్రీ విద్యార్థి నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు బౌరాంపేట ఇందిరమ్మ కాలనీలో నివసించే మణి సుందర్ కుమార్ (వయసు 20)గా గుర్తించారు. అతడు డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతుండగా బుధవారం మధ్యాహ్నం తన స్నేహితులు సాయి కిరణ్, హనుమంతు, నరేందర్‌తో కలిసి బాలయ్యనగర్ బస్తీ సమీపంలోని ఓ పాత క్వారీ గుంత వద్దకు వెళ్లాడు. ఈతకు అనుకూలంగా కనిపించినా, ఆ గుంతలోని నీరు చాలా లోతుగా ఉండటంతో మణి అదుపు తప్పి లోపలికి చేరిపోయాడు. నీటిలో కొట్టుమిట్టాడుతూ కనిపించిన అతడిని



కాపాడేందుకు స్నేహితులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అప్పటికే అతడు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. మణి మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తట్టుకోలేని దుఃఖం తో మణి తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. మణి చదువులో చురుకుగా ఉండే వాడని, మంచి భవిష్యత్తు కోసం పోరాడుతున్నాడని కుటుంబ సభ్యులు భావోద్వేగంతో తెలిపారు. పాత క్వారీ గుంతలో ఈతకు అనుకూలత లేదని, అక్కడ ఎలాంటి జాగ్రత్తలు లేకుండా యువకులు నేరుగా దిగిపోతుండటం ప్రమాదాలకు దారితీస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సంగారెడ్డి జిల్లా కోర్టులో చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్

### కక్షిదారులు స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### జి.భవాని చంద్ర, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 24 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ,రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా



న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి కోర్ట్ ఆవరణలో తేదీ:09-06-2025 నుండి 14-06-2025 వరకు నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ ( (చెక్కు బౌన్స్ )కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.భవాని చంద్ర, ఈరోజు బ్యాంకు అధికారులు చిట్ ఫండ్స్ వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా జడ్జి మట్లాడుతు రాజీ చేయదగ్గ బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నందు చెక్కు బౌన్స్ కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జి.భవానీ చంద్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన వీర్నాల సత్యనారాయణ.....

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీర్నాల సత్యనారాయణ సామాజిక కార్యకర్త...

పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి దినపత్రిక ఏప్రిల్ 24 రిపోర్టర్‌బీ జింక గణేష్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివానగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బ్యాతోల్ భాస్కర్ కూతురు పల్లవి, చాకలి మల్లేష్ కూతురు సంగీత,గుడిగే అంజయ్య యాదవ్ కూతురు శైలజ వివాహాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామాజిక కార్యకర్త వీర్నాల సత్యనారాయణ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరికైనా ప్రతి పేదింటి కుటుంబాలకు ముందుగా ఉండి ఆర్థిక సహాయం అందిస్తానని వీర్నాల సత్యనారాయణ పేర్కొన్నారు. ఆ యొక్క కుటుంబం ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల నరేష్ యాదవ్, జి. నవీన్, సాయి కిరణ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఔట్సోర్సింగ్ జేఏసీ క్యాలెండర్ ఆవిష్కరణ

### క్యాలెండర్ నుఆవిష్కరించిన జిల్లా కలెక్టర్... జితేష్ వి పాటిల్

### తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ అధ్యక్షులు... పులి లక్ష్మయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 24 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్: తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అవుట్సోర్సింగ్ జేఏసీ క్యాలెండర్ నీ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేయడం శుభ పరిణామం అని జెసి నాయకులను అభినందించడం జరిగింది, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ అధ్యక్షులు పులి లక్ష్మయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్న వారందరినీ ప్రభుత్వం వెంటనే గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వపరమైనటువంటి అన్ని సదుపాయాలను కల్పించాలని లక్షలాదిమంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న ప్రతి ఉద్యోగిని కి శుభవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలియజేస్తూ వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ద్వారా క్యాలెండర్ను ఆవిష్కరణ చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్యతను కొనసాగించుటకు జిల్లా కలెక్టర్ ద్వారా క్యాలెండర్ ఆవిష్కరణ చేసుకోవడం శుభపరిణామణి, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ ఉద్యోగుల తరఫున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం కోసం ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను సంసిద్ధం చేస్తూ జిల్లాల వారీగా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను ఐక్యం చేస్తూ న్యాయం పారమైనటువంటి హక్కులను సాధించుటకు ఉద్యోగ భద్రత పొందుటకు ముందుకు వెళ్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ అధ్యక్షులు పులి లక్ష్మయ్య తో పాటు జిల్లా అధ్యక్షులు దిలీప జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు



# నిబంధనలు పాటించని క్రషర్ క్వారీలపై చర్యలు......

### స్టోన్ క్రషర్ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న మైనింగ్ అధికారులు..

**పటాన్చెరు నియోజకవర్గం వజ్ర భారతి దినపత్రిక ఏప్రిల్ 24 రిపోర్టర్‌బీ జింక గణేష్:** సంగారెడ్డి కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం మాదారం గ్రామ పోరాట కమిటీ ఇచ్చిన వినతి పత్రానికి సంగారెడ్డి మైనింగ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ సైదుల్ విచ్చేసి మాదారం గ్రామ పరిధిలోని కంకర క్వారీలు క్రషర్స్ లను పరిశీలించి ప్రాజెక్ట్ ప్రతినిధులకు సంబంధిత పత్రాలులను తీసుకొని సంగారెడ్డి మైన్స్ ఆఫీస్ కి రిపోర్ట్ చేయాలని సూచించారు. సైదులు విచ్చేసిన సందర్భంగా మాదారం గ్రామ పోరాట కమిటీ సభ్యులు వారితో పాటు పాల్గొని అక్కడ జరుగుతున్న అక్రమ మైనింగ్ గురించి స్పష్టంగా వివరించడం జరిగింది సైదులు సానుకూలంగా స్పందిస్తూ చట్టపరంగా నియమ నిబంధనలు పాటించని యజమానులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదారం గ్రామ పోరాట కమిటీ అధ్యక్షులు ఎస్ విజయ్ గౌడ్ పోరాట కమిటీ జనరల్ సెక్రెటరీ టి రమణ సింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దాసరి సాయికుమార్ వికాస్ సింగ్ అనిల్ కుమార్ నితిన్ గోపి రాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బల్కంపేట ఎల్లమ్మ గుడిలో విషాద ఘటన -నీటి సంపులో పడి భక్తుడు మృతి



కుత్బుల్లాపూర్ వజ్ర భారతి న్యూస్ ప్రతినిధి :ఆకుల కరుణ, ఏప్రిల్ 24.:హైదరాబాద్‌లోని ప్రసిద్ధ బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం విషాదకర ఘటన చోటుచేసుకుంది. కాచిగూడకు చెందిన బి. బాలాజీ (48) కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనానికి వచ్చాడు. దర్శనం అనంతరం ఆలయం ప్రాంగణంలో అతని మొబైల్ ఫోన్ నీటి సంపులో జారిపోవడంతో, దాన్ని తీయడానికి ఆయన స్వయంగా దిగాడు. అయితే సంపులో నీరు ఉండటంతో అదుపు తప్పి తడబడిన బాలాజీ చౌరపడిపోయాడు. ఇది గమనించిన ఆలయ సిబ్బంది వెంటనే నిచ్చెన సాయంతో అతన్ని పైకి తీసుకొచ్చి సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే బాలాజీ మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ సంఘటన ఆలయ ప్రాంతాన్ని విషాదంలో ముంచేసింది. దైవదర్శనానికి వచ్చి ఇటువంటి ప్రమాదానికి గురవడం పట్ల భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా చర్యల్లో లొసుగులపై ఆలయ నిర్వాహకులను ప్రశ్నించే స్వరం వినిపిస్తోంది. పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఆలయంలో మరింత భద్రతా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఇంటర్ లో ప్రతిభ కనబరిచిన రాగుల శ్రీజను అభినందించిన

బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కాంటస్టెడ్ ఎమ్మెల్సీ రాజు : సిద్దిపేట జిల్లా : ఏప్రిల్ 24,(హుస్నాబాద్ భార్గవాపురం అసెంబ్లీ నియోజకవర్గం/ కోహెడ మండలం ) మండలంలోని తీగలకుంటపల్లి (%ు/ూ% సోమారంపల్లి) గ్రామానికి చేందిన రాగుల తిరుపతి యాదవ్ – స్వప్న దంపతుల కూతురు శ్రీజ ద్వితీయ సంవత్సరం



ఎంపిసి లో 884/1000 , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ... వ్యవసాయ పనిలో తల్లీ దండ్రులకు నిరంతరం సహకరిస్తూ... అటు చదువులో మంచి మార్కుల తో ప్రతిభ కనబరిచిన సందర్బంగా భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, కాంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సన్మానం చేశారు. భవిష్యత్ లో ఉన్నత చదువులో రాణించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రాగుల తిరుపతి యాదవ్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాద దాడి వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన మేడ్చల్ జిల్లా

కుత్బుల్లాపూర్ వజ్రభారతి న్యూస్, ప్రతినిధి : ఆకుల కరుణ,ఏప్రిల్ 24: జమ్ము కాశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి దేశాన్ని తీవ్రంగా కలిచివేసింది. ఈ దాడిలో అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం హృదయవిదారకంగా మారింది. దేశవ్యాప్తంగా తీవ్ర స్పందనలతో పాటు, తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాల ప్రజలు నిరసనల్లో పాల్గొన్నారు. మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, మల్లాపూర్ ప్రాంతాల్లో వేలాదిమంది రోడ్లపైకి వచ్చి క్యాండిల్ ర్యాలీలు నిర్వహించారు. చేతుల్లో మెరిసే మెళకువలతో, నోళ్లలో నినాదాలతో ప్రజలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ధ్వని చేశారు. "ఉగ్ర మూకలను అంతం చేయాలి," " కడగొట్టిన దాయాదికి బుద్ధి చెప్పాలి" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.నిరసనల్లో యువత నుంచి వృద్ధుల వరకు పాల్గొనడం గమనార్హం. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదని, ఈ దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా గట్టిగా శిక్షించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. ర్యాలీల్లో జాతీయ జెండాలతో పాటు వీరభోగ వసుందర నినాదాలు ప్రతిధ్వనించాయి.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దేశవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ అమలులోకి రావాలని పలువురు అభిప్రాయపడ్డారు. శాంతి స్థాపనకు పౌరులు ఇలా గళం విప్పడం దేశీయ చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది.

## భారత రాజ్యాంగం సజీవ దస్తావేజు

### దళిత ఫాంథర్ నేత కీర్తి డోలే





**వజ్రభారతి దినపత్రిక తెలంగాణ స్టేట్ బ్యూరో. ఏప్రిల్ 24:** గొప్ప సామాజిక కార్యకర్త జగదీష్ నగర్కర్ 4వ సంస్మరణ నిమిత్తంగా "75 ఏళ్ల భారత రాజ్యాంగం పురోగతి, ప్రస్తుత స్థితి, భవిష్యత్తు" అంశంపై సదస్సు జరిగింది. ఇందులో అర్.పి.ఐ నేత ప్రవీణ్ మోరే, బిఎంసీ మాజీ అధికారి నరేంద్ర పగారే, త్రిరత్న బౌద్ధ సమాఖ్యకు చెందిన ధమ్మచారి బోధిసేన్, మాజీ బిఎంసీ అధికారి ప్రకాష్ పాటిల్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య మార్గదర్శకులుగా బాంబే హైకోర్టు లాయర్, దళిత పాంథర్ నాయకులు కీర్తిబావు డోలే మాట్లాడుతూ భారత రాజ్యాంగం సజీవమైన దస్తావేజు అంటూ కొనియాడారు. స్వతంత్రం అనంతరం రాజ్యాంగం అవశ్యకృత, జ్యుడీషియల్ రివ్యూ విశిష్టతలు, సుప్రిమసి ఆఫ్ కన్స్టిట్యూషన్, రాజ్యాంగ నైతికత అనే బహుముల్య అంశాలను సవిస్తరంగా వివరించారు. మరో గైడ్ ప్రొఫెసర్ జయమంగల్ ధనరాజ్ భారత రాజ్యాంగం 75ఏళ్ల పాటు దేశంలో చెక్కు చెదరకుండా బలంగా ఉండడానికి పలు కారణాలను చక్కగా వివరించారు. బుధవారం సాయంత్రం బాందిల్కి సామాజిక సంస్థ, రుణానుబంద్ అభియాన్ ల ఆధ్వర్యంలో దాదర్లోని నాయర్ హాల్లో సదస్సు నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత ప్రమోద్ సావంత్ చేయగా, కమలాకర్ షిండే వ్యాఖ్యాతగా వ్యవహరించారు. "బాందిల్కి" కార్యకర్తలైన రూపేష్ పురాల్కర్, ప్రదీప్ షిందే, సతీష్ నికల్జే, ప్రకాశ్ అశ్వేకర్, తుషార్ కాంబ్లే, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

## పహాల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**ముంచంగిపుట్టు, వజ్రభారతి, ఏప్రిల్ 24:** జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తు మండల కేంద్రంలో కూటమి నాయకులు కొవ్వొత్తుల ర్యాలీని చేపట్టారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ముంచంగిపుట్టు మండల కేంద్రంలో క్యాండిల్ ర్యాలీతో నిరసన వ్యక్తం చేస్తున్నామని, మృతుల ఆత్మకు శాంతి కలిగేలా కొవ్వొత్తుల ర్యాలీతో నివాళులర్పించమని కూటమి నాయకులు తెలిపారు. ఈ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులు కే చందు, తెదేపా నాయకులు వనబసింగి సర్పంచ్ వి లక్ష్మణ్, జనసేన పార్టీ మండలప్రధాన కార్యదర్శి జే సతీష్ కుమార్, తెదేపా క్లస్టర్ ఇంచార్జి ఎం చిన్ని బాబు, కూటమి నాయకులు ఎం సూర్యనారాయణ, మురళి, నాగేష్, హరిబందు, సూర్యనారాయణ, బాబురావు, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభావంతులకు సన్మానం





**ఉండ్రాజవరం, వజ్ర భారతి, ఏప్రిల్ 24 :** ఇంటర్మీడియట్ ద్వి తీయ సంవత్సరం ఫలితాల్లో వెలగదుర్రు గ్రామానికి చెందిన కవల విద్యార్థులు గున్నేపల్లి తనుశ్రీ, గున్నేపల్లి తన్విక లు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ మేరకు స్వగ్రామం వెలగదుర్రు లో పంచాయతీ వద్ద గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆ కవల చిన్నారులను ఘనంగా సన్మానించారు.ఈ విద్యార్థులు ఉండ్రాజవరం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదివారు. ఇంటర్ ఫలితాల్లో సీఈసీ గ్రూపులో గున్నేపల్లి తన్విక 1000 మార్కులకు గాను 815 మార్కులు సాధించిన కళాశాలలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. గున్నేపల్లి తనుశ్రీ సీఈసీ విభాగంలో 1000 మార్కులకు గాను 789 మార్కులు సాధించి కళాశాలలో ద్వితీయ స్థానం సాధించింది. ప్రభుత్వ కళాశాలలో చదివి ఉత్తమ మార్కులతో కళాశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన ఈ కవల చిన్నారులను అభినందించారు. తెదేపా నాయకులు ముదునూరి రవీంద్రరాజు, పాతూరి నరేంద్రబాబు, దాసరి వెంకన్న, దొడ్డా సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు సత్కరించారు.

## వలస కార్మికులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం

### వలస కార్మికుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### కార్మిక చట్టాలు అమలు చేయని యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ డిమాండ్...సిఐటియు సంగారెడ్డి జిల్లా నాయకులు కే. రాజయ్య



**సంగారెడ్డి జిల్లా వజ్రభారితి న్యూస్ ఏప్రిల్ 24 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరులోని శ్రామిక్ భవన్లో వలస కార్మికుల సదస్సు జరిగింది, ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్, సంగారెడ్డి జిల్లా నాయకులు కే. రాజయ్య, హాజరైమాట్లాడుతూ వలస కార్మికులను బానిస లాగా పరిశ్రమల, సంస్థల యజమానులు చూస్తున్నారని, ఈ పద్ధతి వెంటనే మారాలని ఆయన హెచ్చరించారు. వలస కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతేరాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు, వలస కార్మికులను కేంద్ర ప్రభుత్వము మోడీ ప్రభుత్వము ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ఆయన దుయ్యా పట్టారు. వలస కార్మికుల చట్టాన్ని మొత్తం నీరుగార్చిందని ఆయన అన్నారు, మోడీ వలస కార్మికుల గురించి ఏం ఆలోచించడం లేదని ఆయన అన్నారు, వలస కార్మికుల కోసం ప్రత్యేక పథకాన్ని తేవాలని ఆయన డిమాండ్ చేశారు. వలస కార్మికులను బానిసల కంటే హీనంగా చూస్తున్నారని, పని గంటలు, కనీస వేతనం ,ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా, సెలవులు ఏ ఒక్క హక్కులు కూడా వీళ్ళకు అమలు చేయడం లేదని అన్నారు. వలస కార్మికుల చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారని ఆయన అన్నారు. వలస కార్మిక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ప్రమాదాలలో చనిపోతే శవాలను కూడా మాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశాడు, ఆగమే గల మీద పేరెంట్స్ ను పిలిపించి శవాన్ని పంపించి వేస్తున్నారని ఆయన అన్నారు, వివిధ పరిశ్రమలలో గాని సంస్థలలో గాని భవన నిర్మాణాల్లో గాని ప్రాజెక్టులలో గాని వలస కార్మికులు గాయపడితే కనీసం ఆస్పిటల్ కూడా చూపించడం లేదని ఆయన అన్నారు, కనీస వేతనాలు ఈఎస్ఐ కార్మిక చట్టాలను అమలు చేయని యజమానుల పైన క్రిమిన కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన అన్నారు. ఆ రకంగా చేస్తేనే వలస కార్మికుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు, లేబర్ కోడి ల వల్ల మరింతగా వీళ్ళ జీవన విధానం వలస కార్మికులకు హక్కులను కోల్పోతారని ఆయన అన్నారు, లేబర్ కొడల ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వలస కార్మికులందరూ ఐక్యం కావాలని విజ్ఞప్తి చేశారు, పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. మే 20 జరిగే సమ్మెలో వలస కార్మికులందరూ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు..ఈ సదస్సులో సిఐటియు జిల్లా కోశాధికారి కె రాజయ్య తో పాటు సిఐటి నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## ఉగ్రవాద దాడి నిరసనగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన మాజీ మంత్రి, రాజోలు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ గొల్లపల్లి





**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్ర భారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు ఏప్రిల్ 24, రాజోలు నియోజకవర్గం :** తమ ఉనికి కోసం జమ్మూ కాశ్మీర్లో అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను తుద ముట్టించాలని,భారతదేశ ప్రభుత్వం దాడికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, భారత దేశంలో ఉన్న ప్రతి పౌరుడు దాడుల పట్ల స్పందించవలసిన అవసరం ఉన్నదని, ఉగ్రవాదుల చేతిలో అసువులు బాసిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని వైఎస్ఆర్సిపి రాజోలు నియోజకవర్గ ఇంచార్జ్ గొల్లపల్లి సూర్య రావు అన్నారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్ ఇచ్చిన ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గ ఇంచార్జి గొల్లపల్లి సూర్యారావు నాయకత్వంలో మలికిపురం పార్టీ కార్యాలయం నుండి వేంకటేశ్వరస్వామి వారి గుడివద్ద మెయిన్ రోడ్ వరకు వైఎస్ఆర్సిపి క్యాడర్ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి, ఉగ్రవాదుల చేతిలో అశువులు బాసిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గ వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు, వివిధ విభాగాల అధ్యక్షులు, సోషల్ మీడియా యోధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వితంతు పింఛను పొందే అవకాశం: ఎంపిడిఓ కృష్ణ మోహన్.

అల్లవరం వజ్ర భారతి, ఏప్రిల్24: మండలం లోని 23 సచివాలయాల పరిధిలో ఏదైనా సామాజిక పింఛను పొందుతూ 2023 డిసెంబర్ 1 నుండి అక్టోబర్ 31 , 2024 లోపు మరణించిన మగ పింఛనర్ భార్యలకు కొత్తగా స్పౌజ్ పింఛను పొందే అర్హత కల్పించారు. ఆ పీరియడ్ లో భర్త ఏదైనా పింఛను పొందుతూ మరణించి ఉంటే భార్యలు వారి సచివాలయం లో వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఇస్తూ స్క్రీన్ ఇచ్చారు. ఇలా దరఖాస్తు చేసిన వారికి జూన్ 1 న రూ 4000 వితంతు పింఛను ఇస్తారుకావున అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలియ చేస్తున్నాంము అని ఎంపీడీఓ బి కృష్ణ మోహన్ తెలిపారు.



# ఎస్.ఎస్.సి ఫలితాలలో "తిరుమల" విజయభేరి





















తణుకు: వజ్రభారతి, ఏప్రిల్ 23:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో తణుకులోని తిరుమల ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించినట్లు తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు. 17 మంది విద్యార్థులు హాజరుకాగా 100% ఉత్తీర్ణత పొందారని, ఆర్.గౌతమ్ సుధీప్ 591 మార్కులు, పి. కృష్ణ సందీప్ 590మార్కులు, టి. జయరామ రెడ్డి 589 మార్కులు, ఎన్. శ్రీ దుర్గ 583 మార్కులు, మొత్తం ఇద్దరు విద్యార్థులు 590 పైన, 4 గురు విద్యార్థులు 580 పైన, 7 గురు విద్యార్థులు 570 పైన, 8 మంది విద్యార్థులు 560 పైన, 11 మంది విద్యార్థులు 550 పైన, 14 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను పుష్పగుచ్చాలతో తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావుఅభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థల డైరెక్టర్ సరోజినిదేవి, అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి. విజయలక్ష్మి మరియు విద్యాసంస్థల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.





## గ్రామాభివృద్ధిలో పంచాయతీ రాజ్ శాఖ ముఖ్యమైన పాత్ర వహిస్తుంది...

### ఎంపీపీ ఇళ్ల శేషారావు.

అల్లవరం వజ్ర భారతి ఏప్రిల్24: అల్లవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . సభాధ్యక్షులుగా అల్లవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఇళ్ళ శేషగిరిరావు,కన్వీనర్ గా ఎంపీడీవో కృష్ణమోహన్ సభను ప్రారంభించారు. సభ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ రాజ్ శాఖ ప్రముఖ పాత్ర వహిస్తుందని అటువంటి ఈ రోజున పంచాయతీ దినోత్సవం జరుపుకోవడం సంతోషాన్నిస్తుందని పంచాయతీరాజ్ ఉద్యోగస్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మండలం ఎంపీటీసీ సభ్యులు నిచ్చెనకోళ్ళ మౌనిక వరలక్ష్మి , తిక్క శేషుబాబు , గ్రామపంచాయతీ సర్పంచులు, డిప్యూటీ ఎంపీడీవో నాగేంద్ర, మండల పరిషత్ ఏఓ లక్ష్మణరావు ఆర్ ఎస్ డబ్ల్యు జె ఈ స్వామి, పంచాయతీరాజ్ జె ఈ ఫకీర్, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మరియు మండలపరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోడసకుర్రులో ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం.



**అల్లవరం వజ్ర భారతి, ఏప్రిల్24 :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద గురువారం సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.యస్.యస్.కృష్ణ మోహన్ పాల్గొని గ్రామ ప్రజలకు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ప్రాముఖ్యత ను వివారించారు.ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి,ఉపసర్పంచ్ అడపా వెంకటేశ్వరావు, వార్డు సభ్యులు చింతా శ్రీనివాస్,అడపా శ్రీనివాస్, ఒలేటి పరమేష్,ఏ వి నాగేశ్వరావు, ఎంపీటీసీ సభ్యులు ముత్యాల బాబీ,రొక్కాల నాగేశ్వరావు,రోళ్ల శ్రీనివాస్,దొమ్మేటి రాధాకృష్ణ,గ్రామ ప్రజలు,పంచాయతీ కార్యదర్శి బి ఆదిశంకరం,వి ఆర్ ఓ చిట్టిబాబు,ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్లు,హెల్త్ సిబ్బంది,సచివాలయ ఉద్యోగులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి..!

## జిఓ నెంబర్ 3 పునరుద్ధరణకు కృషి చేస్తూ, దానికి బదులుగా నూతన ఆర్డినెన్స్ తీసుకురావాలి




ముంచంగిపుట్టు, వజ్రభారతి, ఏప్రిల్ 24: గిరిజన ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి గిరిజనులకే వంద శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన సంఘం ఉపాధ్యక్షుడు కొర్ర త్రినాథ్, ముంచంగిపుట్టు మండల గిరిజన సంఘం అధ్యక్షుడు ఎం ఎం శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం గిరిజన సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సి నోటిఫికేషన్ లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వంద శాతం గిరిజనులు జీవిస్తున్న ప్రాంతంలో 95శాతం గిరిజనేతరులకు డీఎస్సీలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ అని అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ లో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 512 పోస్టులకు గాను 482 ఉపాధ్యాయ పోస్టులు గిరిజనేతరులకు కేటాయించి, 30 పోస్టులు మాత్రమే గిరిజన అభ్యర్థులకు కేటాయించడం దుర్మార్గం అన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరకు పర్యటనలో మాట్లాడుతూ.. జిఓ నెంబర్3 రద్దు అయిందని, వాటి పునరుద్ధరణకు కృషి చేస్తూ, దానికి దీటుగా మరో జీవో విడుదల చేసి ఆదివాసులకు అన్యాయం చేయకుండా డీఎస్సీ విడుదల చేస్తానని హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీలను మరచి ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. మెగా డీఎస్సీలో 16037 ఉపాధ్యాయ పోస్టుల్లో ఆరు శాతం మాత్రమే గిరిజన అభ్యర్థులకు కేటాయించారని దీంతో గిరిజన డిఎస్సి అభ్యర్థులు తీవ్ర నష్టపోతున్నారని అన్నారు. పాడేరు పాలకవర్గ సమావేశంలో గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడిన మాటలు దుర్మార్గమని, ఓ మంత్రిగా గిరిజనులకు ఏ విధంగా న్యాయం చేస్తున్నారని ప్రశ్నించారు. జిఓ నెంబర్ 3 స్థానంలో క్రొత్తగా ఆర్డినెన్స్ తీసుకువచ్చి ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఈనెల 30 తారీఖు లోపు ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన నిరుద్యోగ యువతతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు, ఐద్వా మహిళ మండల అధ్యక్షురాలు ఎస్ ఈశ్వరి, వైసిపి నాయకుడు కూడ దాసు, గిరిజన సంఘం నాయకులు జి నారాయణ, పి రామదాసు, కే దోమ్ము, జి జీనబంధు తదితరులు పాల్గొన్నారు.

# పది రోజుల వ్యవధిలో 12 మూగజీవాలు మృతి

### అధికారులను వేడుకున్న స్పందన లేదని రైతుల ఆవేదన

### ఐటిడిఎలో జరుగు మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం

### మాజీ సర్పంచ్ జనం ముల్యా, బాధిత రైతులు

**ముంచంగిపుట్టు, వజ్రభారతి, ఏప్రిల్ 24:** వింత వ్యాధితో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. పది రోజులవ్యవధిలో 12 మూగజీవాలు మృతి చెందడం తో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇంత ఘోరం జరుగుతున్న గ్రామం వైపు కనీసం కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు. మండలంలో గల పనసపుట్టు పంచాయితీ కడుతుల గ్రామంలో 10 రోజుల వ్యవధిలో 12 మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన కిరసాని రాజేష్ - 1, సీస రాజబంధు - 03, కిరసాని విగ్నేష్ - 2, ఇంజర్ల సాదూరం - 2, కిరసాని రాజు - 1, సీసా కృష్ణమూర్తి - 1, కిరసాని బుద్దు - 1, గెమ్మెలి సొన్ను - 1. గ్రామంలో 9 మంది రైతుల ఆవులు, గేదెలు, పోతులు మృత్యువాత పడటంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులకు సమాచారం అందించినప్పటికీ కనీసం వారు స్పందించటం లేదని, పశువైద్య అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని, వైద్యం అందించి ఉంటే కనీసం బ్రతికేవేమో అని అధికారుల తీరుపై బాధిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం పాడేరు ఐటిడిఎ లో జరుగు మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని పనసపుట్టు మాజీ సర్పంచ్ జనం ముల్యా తెలిపారు. మూగజీవాలకు గొంతు వాపు, కడుపు ఉబ్బరంతో నోటి నురుగతో హఠాత్తుగా మృత్యువాత పడుతున్నాయని, అవి దేనికి చనిపోతున్నాయో కూడా తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో మార్లు సమాచారం అందించినప్పటికీ మండల పశు వైద్య అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. వేలలో ధనాన్ని వెచ్చించి కొన్న మగ జీవాలు కళ్లదుట మృత్యువాత పడుతుంటే ఏమి చేయలేని పరిస్థితి నెలకొందని ఓ రైతు కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రాణాలతో ఉన్న వాటిని వైద్యం అందించి మూగజీవాలు కోల్పోయి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.











# రాజుకంటే ఎక్కువ దేవుడి కంటే తక్కువ

ఆరేళ్ల క్రితం విడుదలైన మలయాళ చిత్రం 'లూసిఫర్' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయం సాధించింది. మోహన్‌లాన్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా పొలిటికల్ డ్రామాగా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్‌గా తెరకెక్కిన 'ఎల్ 2: ఎంపురాన్' నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. దాదాపు 180కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సినిమాపై దక్షిణాదిలో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా టైటిల్ 'ఎంపురాన్'కు అర్థమేమిటని చర్చ సోషల్‌మీడియాలో జరుగుతున్నది. 'లూసిఫర్' అంటే క్రైవస్తంలో దైవదూత అని అర్థం. భగవంతుని ఆజ్ఞను వ్యతిరేకించి భువిపైకి వచ్చి దుష్టుడిగా మారి, మానవాళి పాపాలు చేసేందుకు ప్రేరేపించేవాడినే 'లూసిఫర్' అంటారు. ఇక సీక్వెల్ 'ఎంపురాన్' టైటిల్ అర్థం ఏమిటంటే..'రాజు కంటే ఎక్కువ.దేవుడి కంటే తక్కువ' అని అర్థం. సినిమాలో హీరో మోహన్‌లాల్ పాత్ర తాలూకు వ్యక్తిత్వాన్ని ఆవిష్కరిస్తూ ఈ టైటిల్ పెట్టారని తెలిసింది.

# సంపాదనలో నంబర్‌వన్

అగ్ర కథానాయిక రష్మిక మందన్న పట్టిందల్లా బంగారమవుతున్నది. ఇటీవలకాలంలో ఈ కన్నడ కస్తూరి నటించిన సినిమాలన్నీ ఐదొందల కోట్ల వసూళ్ల మైలురాయిని దాటడం విశేషం. యానిమల్, పుష్ప-2, ఛావా చిత్రాలు బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టాయి. దాంతో అభిమానులు మోస్ట్ లక్కీయెస్ట్ హీరోయిన్ ఇన్ ఇండియన్ సినిమా అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ భామ ఆస్తుల గురించి ఫోర్బ్స్ సంస్థ ఆసక్తికరమైన విషయాలను బయటపెట్టింది.

ఇప్పటికే రష్మిక మందన్న 70కోట్ల వరకు ఆస్తులను సంపాదించిందని, త్వరలో అది 100కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది. హైదరాబాద్‌తో పాటు ముంబయి, బెంగళూరు, గోవా, కూర్గ్‌లో రష్మిక మందన్నకు సొంత నివాస భవనాలున్నాయి. వీటి విలువ వందకోట్లకుపైనే ఉంటుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దక్షిణాదితో పాటు హిందీలో వరుస సక్సెస్‌లతో రష్మిక మందన్న రెమ్యునరేషన్‌ను భారీగా పెంచిందని, ఒక్కో సినిమాకు పది కోట్ల వరకు ఛార్జ్ చేస్తుందని చెబుతున్నారు. దక్షిణాది కథానాయికల్లో సంపాదనపరంగా ఆమె నెంబర్‌వన్ అని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.



# ఆ రోజు అవకాశం రాదనుకున్నా..!

**డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్ ఆసక్తికర వ్యాఖ్యలు..**

సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. ప్రదీప్ రంగనాథన్ హీరోగా వచ్చిన 'డ్రాగన్' చిత్రంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. చిత్ర పరిశ్రమలోకి 2021లోనే ఎంట్రీ ఇచ్చినా.. ఈ తమిళంలో తొలిసారిగా నటించిన చిత్రమే కయాదుకు మంచి గుర్తింపును తీసుకువచ్చింది. ప్రస్తుతం తమిళంలోనే అథర్వ సరసన నటిస్తున్నది. ఈ క్రమంలో ఇంటర్వ్యూలో కయాదు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన అమ్మాయినని.. అందరూ కలలను సాకారం చేసుకోవడం కష్టమని చెప్పింది. తాను రాణించి.. లక్ష్యాన్ని సాధించాలని కలలు కంటున్న అమ్మాయిలకు మార్గం సుగమం చేయాలని అనుకుంటున్నానని చెప్పింది. డ్రాగన్‌కు ముందు కయాదు అంటే ఎక్కువ మందికి తెలియదని.. ప్రస్తుతం సినిమాలోని తన పాత్రను ఇష్టపడుతున్నారని.. ఇప్పటికీ తనను కయాదు లోహర్‌గానే గుర్తిస్తారని చెప్పింది. ఇది సాధించడం చాలా కష్టమని.. ఈ ప్రేమను పొందడం తన అదృష్టమని తెలిపింది. దర్శకులు, నిర్మాతలు నాలోని ప్రతిభను గుర్తిస్తున్నారని.. తాను ఎప్పుడు కలలు కనే ప్రాజెక్టులు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. కాలేజీలో చదువుతున్న సమయంలో టైమ్ ఫ్రెష్ ఫేస్ సీజన్-12లో పాల్గొనాలని తల్లి సూచించిందని.. వేసవి సెలవుల సీజన్ కావడంతో పాల్గొని గెలిచానని చెప్పింది.

# బిగ్‌బాస్9 సీజన్‌కు హోస్ట్‌గా విజయ్‌దేవరకొండ



బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగుకి ప్రేక్షకులలో మంచి ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 8 సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో 9వ సీజన్‌కి సిద్ధమవుతుంది. ఇక 9వ సీజన్ మరింత రసవత్తరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే కొత్త సీజన్‌కి కొత్త హోస్ట్ రాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే వచ్చిన 8 సీజనలలో మొదటి సీజన్‌కి అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ హోస్ట్ చేయగా ఆ తర్వాత వచ్చిన సెకండ్ సీజన్‌కి నాని వ్యాఖ్యతగా వ్యవహారించాడు. ఇక మూడవ సీజన్ నుంచి ఇప్పటివరకు సక్సెస్‌ఫుల్ హోస్ట్‌గా రాణిస్తున్నాడు కింగ్ నాగార్జున. అయితే తాజాగా వచ్చే కొత్త సీజన్‌కి టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ హోస్ట్‌గా చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీపికి సంబంధించిన వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ వార్త విన్న విజయ్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడం మొదలుపెట్టారు. కాగా ఇందుకు సంబంధించి బిగ్ బాస్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో కింగ్‌డమ్ అనే సినిమాలో నటిస్తున్నాడు.

# వినోదానికి సరికొత్త నిర్వచనం



మెగాస్టార్ చిరంజీవి పర్‌ఫెక్షనిస్ట్. ఏ పాత్రలోనైనా చక్కగా ఒదిగిపోతారు. ఇక ఆయన కామెడీ టైమింగ్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. చిరు పూర్తిస్థాయి కామెడీ సినిమా చేస్తే చూడాలని ఆయన అభిమానులు ఆతృతగా ఎదరుచూస్తున్నారు. వారి నిరీక్షణకు తెరదించుతూ ఫుల్‌లెంగ్త్ కామెడీ రోల్ కోసం ఆయన సిద్ధమవుతున్నారు. వివరాల్లోకి వెళితే.. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. షైన్‌స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ పతాకాలపై సాహు గారపాటి నిర్మించనున్నారు. బుధవారం సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. దర్శకుడు అనిల్ రావిపూడి తనదైన శైలిలో అద్భుతమైన కామెడీ, యాక్షన్, ఎమోషన్ మేళవించి ఈ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని, కథ విన్నవెంటనే చిరంజీవి సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, వినోదానికి సరికొత్త నిర్వచనంలా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈ సినిమా చిరంజీవి..శంకర్ వరప్రసాద్‌గా పూర్తి స్థాయి కామెడీ అవతార్‌లో కనిపిస్తారని దర్శకుడు అనిల్ రావిపూడి పేర్కొన్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

inted, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
ted at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU